
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 155 | ది. 21-8-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 155 | Date : 21-8-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


## కేంద్రానికి సుప్రీం మరో బిగ్ షాక్..!

### ఆ నిర్ణయంపై వెనక్కి తగ్గబోం..!



**న్యూఢిల్లీ, ఆగష్టు 20 (వార్తాప్రభ) :** రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి పంపిన బిల్లుల్ని గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించకుండా కాలయాపన చేయడాన్ని తప్పుబడుతూ ఇందుకు గడువుల్ని నిర్దేశించిన సుప్రీంకోర్టు. తీవ్ర విమర్శలు, సుదీర్ఘ విచారణ తర్వాత కూడా ఆ నిర్ణయం నుంచి వెనక్కి తగ్గేందుకు నిరాకరించింది. ఈ మేరకు ఈ ఏడాది ఏప్రిల్ 12న రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల క్లియరెన్స్ పై ఇచ్చిన ఆదేశాలను పక్కనబెట్టబోమని ఛీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు జడ్జీల సుప్రీం బెంచ్ తేల్చిచెప్పేసింది. గతంలో తమిళనాడు అసెంబ్లీ ఆమోదించి పంపిన 10 బిల్లుల్ని క్లియర్ చేసేందుకు గవర్నర్ బీఎన్ రవి ఇష్టపడలేదు. దీంతో వాటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపారు. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసును విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆ 10 బిల్లులు ఆటోమేటిగ్గా ఆమోదం పొందినట్లేనని ప్రకటించింది. దీంతో పాటు రాష్ట్రపతి, గవర్నర్లకు రాష్ట్రాలు పంపిన బిల్లుల్ని క్లియర్ చేసేందుకు గడువులు కూడా విధించింది. అయితే ఆ తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై విచారణ జరిపిన సీజేఐ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం.. గతంలో ఇచ్చిన తీర్పును పక్కనబెట్టబోమని తేల్చిచెప్పేసింది. అయితే తమిళనాడు కేసులో అప్పీలును స్వీకరించబోమని, కానీ నిర్ణయం కాకుండా సూచన మాత్రమే చేస్తామని తెలిపింది. తాము సలహా పరిధిలో ఉన్నామని, అప్పిలేట్ పరిధిలో లేమని బెంచ్ లో ఒకరైన జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కోర్టు ఓ అభిప్రాయాన్ని వినవచ్చు కానీ తీర్పును తోసిపుచ్చదని తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గతంలో లేవనెత్తిన 14 ప్రశ్నలకు తమిళనాడు కేసులో ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు ద్వారా సమాధానాలు లభించాయని రాష్ట్రం తరపున హాజరైన లాయర్ అభిషేక్ సింఘ్వీ, కేరళ తరపున హాజరైన మరో లాయర్ కేకే వేణుగోపాల్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఇప్పటికే ఇచ్చిన తీర్పును తిరిగి సమీక్షించడానికి రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద ఉన్న అధికారాన్ని వాడలేరని తెలిపారు. కానీ అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇద్దరూ కోర్టు వాస్తవానికి ఆర్టికల్ 143 కేసుల్లో గత తీర్పుల్ని సమీక్షించవచ్చని, లేదా మార్చవచ్చని వాదించారు. చివరికి విచారణ రేపటికి వాయిదా పడింది.

## ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ నామినేషన్

**న్యూఢిల్లీ, ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం చోటుచేసుకుంది. అధికార ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమం ఎన్డీఏ కూటమి ఐక్యతను, బలాన్ని ప్రదర్శించేలా సాగింది. రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు చేసే సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వంటి అగ్రనేతలు ఆయన వెంట ఉన్నారు. కూటమిలోని కీలక నేతలంతా హాజరుకావడంతో ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రాధాన్యత ఏర్పడింది. సెప్టెంబర్ 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## బాబు దయ, జైల్లో అంతా వైసీపీ వాళ్లేగా..!

### -జైల్ నుంచి రిలీజ్ కాగానే కాకాణి సంచలనం



**నెల్లూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** మద్యం, మైనింగ్ సహా పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొం టూ అరెస్టు అయి నెల్లూరు జైల్లో ఉన్న వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఎట్టకేల కు విముక్తి లభించింది. తాజా గా ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేయ డంతో జైలు నుంచి విడుదల య్యారు. దీంతో ఆయన్ను కలి సేందుకు కుటుంబ సభ్యులతో పాటు వైసీ పీ కార్యకర్తలు, నేతలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా కాకాణి కీలక వ్యాఖ్యలు చేశా రు. నెల్లూరులోని జిల్లా కేంద్ర కారాగారం నుండి కాకాణి గోవర్ధన్‌రెడ్డివిడుదల అయ్యారు. విడుదల అనంతరం మీడియా తో మాట్లాడిన మాజీ మంత్రి కాకాని... సంచలన వ్యాఖ్యలు చేశారు. తన కున్న ఆస్తి ప్రజ లు, అభిమానం అన్నారు.జిల్లా కేంద్ర కారాగా రం లో అంద రూ వైసీపీ వారేన ంటూ ఆయ న బాంబు పేల్చా రు. జైలు అంటే భయపడాల్సిన అవసరం లేద న్నారు. చంద్ర బాబు నాయుడు దయవల్ల జైల్లో వైసీపీ వారితో ఎక్కువ సమయం గడిపే అవకాశం వచ్చిం దన్నారు. హైకోర్టు బెయిలు మంజూరు చేసిన తర్వాత కూడా ఉద్దేశపూర్వకంగానే విడుదల ఆలస్యం చేశారని అధికారులపై కాకాణి ఆరోపణలు చేశారు. తన నిన్న సాయం త్రం ప్రజలు వచ్చారని, ఈరోజు ఉదయం కూడా వచ్చా రని ఆయన తెలిపారు. ప్రజల అభిమానం మర్చిపోలేనిదన్నారు. నెల్లూ రు జిల్లా లో రెండు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన వ్యక్తిని ఇన్ని రోజులు జైల్లో ఉంచడం చరిత్రలో ఇదే మొదటిసారి అని కాకాణి తెలిపారు. తనపై 6 సోషల్ మీడియా కేసులు పెట్టారని కాకాణి తెలిపారు.

## నెల రోజుల్లో 3 లక్షల కుటుంబాలకు గృహప్రవేశాలు

- వచ్చే ఏడాది మార్చి కల్లా పది లక్షల ఇళ్ల నిర్మాణం.
- ఇళ్లులేని పేదలను గుర్తించేందుకు 15 రోజుల్లో సర్వే
- గృహ నిర్మాణ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏడాది కాలంలో రూ.2,013 కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వం



**అమరావతి,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి సొంతిళ్లు ఉండాలని... ఇందుకోసం తలపెట్టిన గృహనిర్మాణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించిన ముఖ్యమంత్రి... వీటిలో 3 లక్షల ఇళ్లకు వచ్చే నెలలో గృహ ప్రవేశాలు జరగాలని స్పష్టం చేశారు. సంక్రాంతి కల్లా మరో 2 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి నిర్మాణం చేపట్టాలని సూచించారు. బుధవారం సచివాలయంలో గృహ నిర్మాణ శాఖపై మంత్రి కొలుసు పార్థ సారథి, మున్సిపల్ మంత్రి నారాయణ మరియు అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు.రాష్ట్రంలో ఇంకా ఇళ్లులేని పేద కుటుంబాలను గుర్తించి జాబితా రూపొందించాలని ఆదేశించారు. దీనిపై 15 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవసరమైన స్థలాలను గుర్తించాలన్నారు. పెద్ద కుటుంబాలకు ఉమ్మడి ఇళ్లు నిర్మించే యోచన చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పూర్తి చేసేందుకు విడతల వారీగా నిధులు ఇవ్వాలని చెప్పారు.

**త్వరలో 2,73,709 మంది లబ్ధిదారులకు రూ.919 కోట్ల చెల్లింపు :** రాష్ట్రానికి పీఎంఏవై(అర్బన్)బీఎల్సీ, పీఎంఏవై (గ్రామీణ్), పీఎం జన్మాన్ కింద మొత్తం 18,59,504 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో ఇప్పటికి 9,51,351 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలోనే 2.81 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వచ్చే నెలలో ఇంకో 19 వేల ఇళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాది కాలంలో గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2,013.50 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిన మొత్తం 4,305 లేఅవుట్లలో... రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలికవసతుల కోసం రూ.3,296.58 కోట్ల వ్యయం కానుంది. కుప్పం నియోజకవర్గంలో 4,647 మంది గృహ నిర్మాణ లబ్ధిదారులకు రూ.16.37 కోట్లు చెల్లించగా, రాష్ట్రంలోని 2,73,709 మంది లబ్ధిదారులకు రూ.919.29 కోట్లు త్వరలో చెల్లించనుంది. పీఎం జన్మాన్ కింద నిర్మించిన 15,753 ఇళ్లకు రూ.100 కోట్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద నిర్మించిన 15,582 ఇళ్లకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయనుంది. మరోవైపు పీఎంఏవై అర్బన్ కింద ఇళ్లు మంజూరైనప్పటికీ 1,84,510 మంది లబ్దిదారులు ఇంకా గృహ నిర్మాణం చేపట్టలేదని అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు.

**తుది దశకు 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం :** 2018లో 104 పట్టణ స్థానిక సంస్థల్లో 4,54,706 టిడ్కో ఇళ్లకు టెండర్లు పిలవగా, వీటిలో ప్రస్తుతం 1,77,546 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిలో 300 చ.అ. విస్తీర్ణం కలిగిన 45,848 ఇళ్లు, 365 చ.అ. విస్తీర్ణం ఉన్న 12,550 ఇళ్లు, 430 చ.అ. విస్తీర్ణం ఉన్న 25,172 ఇళ్లు... మొత్తం 83,570 ఇళ్లను లబ్దిదారులకు ప్రభుత్వం అందించింది. మరో 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరింది.

## అనర్హులను ఏరివేసేందుకే సదరం సర్టిఫికెట్ల పున:పరిశీలన

- ఇప్పటికి లక్షమందిని అనర్హులుగా తేలారు,మరో 50వేల మంది సర్టిఫికెట్ల పున:పరిశీలనకు రాలేదు
- రాష్ట్ర ఇమేజ్ ను డ్యామేజ్ చేసే విధంగా ప్రతిపక్ష పార్టీ విషం చిమ్ముతున్నది
- 4 రోజుల్లో 47 లక్షల మంది ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నారు
- రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి



**అమరావతి,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** బోగస్ సదరం సర్టిఫికెట్లతో దివ్యాంగుల పింఛన్లను పొందే అనర్హులను ఏరివేసేందుకే సదరం సర్టిఫికెట్ల పున:పరిశీలన కార్యక్రమం జరుగుచున్నదని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. గతంలో ఉన్న అర్హతలను బట్టే సర్టిఫికెట్ల పున:పరిశీలన జరుగుచున్నదని, అర్హతలను మార్చి పింఛనుదారులకు అన్యాయం చేసే విధంగా కూటమి ప్రభుత్వం ఏ మాత్రం ప్రవర్తించడం లేదని ఆయన తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం క్రింద దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చే రూ.6,000/- ల పింఛనును గత ప్రభుత్వం హయాంలో అనర్హులకు కూడా మంజూరు చేసి దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 7.86 లక్షల మంది దివ్యాంగ పింఛన్లను పొందడం జరుగుచున్నదని, వారిలో 5.10 లక్షల మందికి చెందిన సదరం సర్టిఫికెట్లను పున:పరిశీలించేందుకు నోటీసులు జారీచేయడం జరిగిందన్నారు. అయితే ఇప్పటి వరకూ 4.50 లక్షల మంది వారి సర్టిఫికెట్లను తనిఖీ చేయించుకోగా, వారిలో దాదాపు ఒక లక్ష మంది అనర్హులు ఉన్నట్లు గుర్తించడమైందన్నారు. అదే విధంగా మిగిలిన వారు తమ సర్టిఫికెట్లను రీవెరిఫై చేయించుకొనేందుకు ముందుకు రాలేదన్నారు. వీరందరికీ మరో సారి నోటీసులు జారీ చేస్తామని, అప్పటికీ వారు ముందుకు రాకపోతే వారి పింఛన్లను నిలుపుదల చేస్తామని తెలిపారు. అయితే వైద్యులు ఎవరిని అయితే అనర్హులుగా ధృవీకరించారో వారు మరో సారి తమ అర్జీని మండల అభివృద్ధి అధికారికిగాని, మున్సిఫల్ కమిషనర్ కు గాని అందజేసినట్లైతే మరో సారి వారి అర్హతను పరిశీలించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అపారమైన సహజ వనరులు ఉన్నాయని, వాటికి తోడు వృత్తి నైపుణ్యం యువత కూడా పెద్ద ఎత్తున ఉందని, వీటిని సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వం అహర్నిశలూ కృషి చేస్తున్నదని, ప్రతి పక్ష పార్టీలు కూడా ఈ యజ్ఞానికి సహరిస్తూ రాష్ట్రాభివృద్ధికి చేయూతను అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రేవంత్ రెడ్డి విన్నపం పనిచేస్తుందా ..?



**హైదరాబాద్,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్కడ్ వ్యక్తిగత కారణాలతో ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం టిఫికేషన్ విడుదల చేసింది. అధికార ఎన్డీఏ తరపున రాధాకృష్ణన్‌ను ఎంపిక చేశారు. ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించాలని ప్రధాని, కేంద్ర మంత్రులు విపక్షాలను కోరుతున్నారు. ఈ తరుణంలో విపక్ష ఇండియా కూటమి అనూహ్యంగా పోటీకి సై అంది. తెలుగు వ్యక్తి, సుప్రీకోర్టు రిటైర్డ్ జడ్జి సుదర్శన్‌రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఈ అభ్యర్థిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీంతో ఆయనను గెలిపించే బాధ్యతను తన భుజాలపై వేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల నాయకులైన చంద్రబాబు నాయుడు, కేసీఆర్, జగన్‌మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్‌లకు ఒక హృదయపూర్వక విజ్ఞప్తి చేశారు.

**మచ్చలేని వ్యక్తిగా..** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి తరపున సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారు. రాజకీయ జోక్యం లేని వ్యక్తిగా, సుదర్శన్ రెడ్డి నిష్పక్షపాతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కలిగిన వ్యక్తిగా రేవంత్ రెడ్డి వర్ణించారు. ఇది దేశానికి ప్రస్తుతం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సుదర్శన్ రెడ్డి తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తి కావడం, అతని గొప్ప ఖ్యాతిని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అంశాన్ని ఆధారంగా చేసుకొని, చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కళ్యాణ్, బీజేపీ ఎంపీలు మద్దతు ఇవ్వాలని కోరారు. రాజకీయ ఒత్తిళ్ల నుంచి విముక్తమైన వ్యక్తి ఉపరాష్ట్రపతి పదవిలో నిష్పక్షపాతంగా వ్యవహరించగలడని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అయితే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఎన్డీఏ మిత్రపక్షాలుగా ఉన్నందున, వారు ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కు మద్దతు ఇవ్వడం దాదాపు ఖాయం. వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రకారం, జగన్‌మోహన్ రెడ్డి కూడా తన పార్టీని ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ఆదేశించారు. ఇక బీఆర్ఎస్ ఎన్డీఏతో ఉన్న దూరం కారణంగా వారు ఎవరికి మద్దతు ఇస్తారనేది స్పష్టంగా తెలియదు. ఈ సందర్భంలో వారి నిర్ణయం కీలకంగా ఉండవచ్చు. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి తెలుగు రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని జాతీయ స్థాయిలో బలోపేతం చేయాలనే ఆలోచనను ప్రతిబింబిస్తుంది. అయితే, రాజకీయ సమీకరణలు, ఒప్పందాలు ఈ విజ్ఞప్తి ఫలించే అవకాశాలను తగ్గిస్తున్నాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలలో సుదర్శన్ రెడ్డి విజయం బీఆర్ఎస్ వంటి పక్షాల నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఈనేపథ్యంలో రేవంత్ రెడ్డి విన్నపం ఏ మేరకు పనిచేస్తుంది అన్నది ప్రశ్నార్థకం.

## రేపు ఢిల్లీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటించనున్నారు. ప్రతిపక్ష 'ఇండియా' కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు. గురువారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి పయనమవుతారని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు చెందిన జాతీయ స్థాయి నేతలు, ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. ఇండియా కూటమి ఉమ్మడి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు.

## లైఫ్ సైన్సెస్ రంగంలో 54 వేల కోట్ల పెట్టుబడులు

- 2 లక్షల ఉద్యోగాలు.
- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో లైఫ్ సైన్సెస్ రంగం అద్భుత ప్రగతి సాధించిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. డిసెంబరు 2023 నుంచి ఇప్పటి దాకా ఈ రంగంలో రూ.54 వేల కోట్ల పెట్టుబడులు సాధించి గ్లోబర్ లీడర్ గా ఎదిగిందని ఆయన తెలిపారు. బుధవారం నాడు హైదరాబాద్ లో జరిగిన తెలంగాణా లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ ఆరో బోర్డు సమావేశంలో ఛైర్మన్ హెూదాలో ఆయన అధ్యక్షత వహించారు. బోర్డు సభ్యులు డా.రెడ్డీస్ ల్యాబ్స్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఇడి, సిఇఓ డా. సత్యనారాయణ చావ, స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, శక్తి నాగప్పన్ లు పాల్గొన్నారు. లైఫ్ సెన్సెస్ లో భాగమైన ఔషధ తయారీ, మెడికల్ టెక్నాలజీ, టీకాల ఉత్పత్తి రంగాల్లో కొత్తగా 2 లక్షల పైచిలుకు ఉద్యోగాలు సృష్టించగలిగామని శ్రీధర్ బాబు వివరించారు. 'ప్రపంచంలోని అతి పెద్ద 7 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్ ఒకటిగా నిలబడింది. దేశంలో ఈ ఘనత సాధించించిన ఒకే ఒక్క నగరం హైదరాబాద్'. లిల్లీ, యామ్ జెన్, ఎంఎస్ డి, జోయెటిస్, ఎవర్ నార్త్, ఒలింపస్ లాంటి దిగ్గజ సంస్థలు హైదరాబాద్ ను ఎంపిక చేసుకున్నాయి'. 'త్వరలో తెలంగాణా నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటిస్తాం. పరిశ్రమలను పెద్ద ఎత్తున ఆకర్షించే అత్యుత్తమ విధానంగా ఉంటుంది'. '2030 నాటికి రాష్ట్ర లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థను 250 బిలియన్ డాలర్లకు తీసుకువెళ్లాలని లక్ష్యం నిర్దేశించుకున్నాం. దీనితో ఏసియా లైఫ్ సెన్సెస్ రాజధానిగా తెలంగాణా శిఖరాగ్రానికి చేరుకుంటుంది'. 'తెలంగాణా స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఏర్పాటు కోసం సాధ్యాసాధ్యాల నివేదిక రూపొందించాలి'.

## స్త్రీ శక్తి పథకం భారం కాదు, బాధ్యత..

- స్త్రీ శక్తి పథకం ఎప్పుడెప్పుడా అని మీడియా, ప్రతిపక్షాలు ఎదురు చూసారు..
- సినిమా సక్సెస్ మీట్ లాగా స్త్రీ శక్తి సక్సెస్ మీట్ పెట్టడం సంతోషం..
- సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రంలో ఒకదాన్ని మించి ఒకటి ఇస్తున్నాం
- ఎక్కువమంది లబ్ధిదారులు ఉన్న పథకం స్త్రీ శక్తి.
- స్త్రీ శక్తి పథకం విజయవంతం - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**విజయవాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** స్త్రీ శక్తి పథకం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతుండటంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆర్టీసీ హౌస్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మీడియాతో మాట్లాడారు.. తొలుత ఆర్టీసీ కార్యాలయానికి వచ్చిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ఘన స్వాగతం పలికారు.. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ "స్త్రీ శక్తి పథకం ఎప్పుడొస్తుందా అని మీడియా, ప్రతిపక్షాలు ఎదురు చూశాయి. ఇప్పుడు సినిమా సక్సెస్ మీట్ లాగా, స్త్రీ శక్తి సక్సెస్ మీట్ నిర్వహించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది" అని ఆయన అన్నారు.. రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలలో ఒకదాన్ని మించి ఒకటి ప్రజల ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. వాటిలో ఎక్కువ మంది లబ్ధిదారులు ఉన్న పథకం స్త్రీ శక్తి అని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు.

**ఎలాంటి సమస్యలు లేకుండా అమలు..** స్త్రీ శక్తి పథకం ప్రారంభించి ఆరవ రోజుకే సుమారు 65 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసారని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు సుమారు ?25 కోట్లు ఖర్చయిందని, ఆ ఖర్చు మొత్తాన్ని ఏపీఎస్ఆర్టీసీకి చెల్లిస్తున్నామని వివరించారు.. ఘాట్ రోడ్ల విషయంలో మొదట్లో వచ్చిన కొన్ని విమర్శలను గంటల్లోనే పరిష్కరించామని చెప్పారు. ప్రతిపక్షాల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు కూడా స్త్రీ శక్తి పథకం అమలును కొనియాడటం రాష్ట్ర ప్రభుత్వానికి గర్వకారణమని తెలిపారు.

**భవిష్యత్ ప్రణాళికలు..** త్వరలోనే 750 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు రానున్నాయని, రాబోయే 4 ఏళ్లలో 2500 ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. వచ్చే 2 ఏళ్లలో పల్లె వెలుగు బస్సులలో కూడా ఏసీ సౌకర్యం కల్పించనున్నామని ప్రకటించారు. తిరుమల మినహా రాష్ట్రంలోని అన్ని ఘాట్ రోడ్లలో మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర బోర్డర్ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని మంత్రి మండిపల్లి తెలిపారు.

**మహిళలకు ప్రత్యేక గుర్తింపు..** కండక్టర్ల కొరత అంశం తమ దృష్టికి వచ్చిందని, తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పురుషులు ఇబ్బందులు పడుతున్నారనే అంశంపై ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మహిళలకు ప్రత్యేక గుర్తింపు కోసం స్మార్ట్ కార్డ్ జారీ చేసే ఆలోచన ఉందని మంత్రి ప్రకటించారు.

**పెట్టుబడులపై స్పష్టత..** పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆకర్షించడంలో భాగంగా మాత్రమే భూములను కేటాయిస్తున్నామని, ఆ భూములు పూర్తిగా ఏపీఎస్ఆర్టీసీ ఆధీనంలో ఉన్నవే అని స్పష్టం చేశారు..

**మా పూర్వజన్మ సుకృతం..** ఈ పథకం అమలు చేయగలగడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం. స్త్రీ శక్తి భారం కాదు, ఇది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. మహిళల ఆశీస్సుల వలననే చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అయ్యారు. మహిళల కోసం ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వకారణం" అని అన్నారు. మీడియా సమావేశంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు గారు, ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పల నాయుడు గారు, ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమల రావు , రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే మరియు ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## ల్యాబ్ టెక్నీషియన్ అభినందించిన ఎమ్మెల్యే



**నందిగామ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** దేవినేని వెంకటరమణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు అందుకున్న ఎల్ టి ఎస్.రవి కిరణ్ ను బుధవారం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య శాలువా కప్పి అభినందించారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ చైర్మన్ వేపూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఇదేవిధంగా రోగులకు మంచి సేవలు అందిస్తూ అన్ని విభాగాల్లో మన జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మన దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ కు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఇంటర్ సప్లిమెంటరీ వాల్యుయేషన్ రెమ్యూనరేషన్ ఇప్పించండి

**పెడన,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ఇటీవల ఎన్టీఆర్ జిల్లాలో జరిగిన ఇంటర్ సప్లిమెంటరీ వేల్యూషన్ విధులు నిర్వహించినకృష్ణా జిల్లాలోని ప్రైవేట్ కళాశాలల మ్యాథ్స్ అధ్యాపకులకు రెమ్యూనరేషన్ ఇప్పించాలని చీఫ్ ఎగ్జామినార్ నరేంద్ర స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మూడు నెలల క్రితం లెక్చరర్ లు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మ్యాథ్స్ సబ్జెక్టుకు సంబంధించి సుమారు 200 మంది ప్రైవేట్ అధ్యాపకులకు నాలుగు లక్షల రూపాయల వరకు రావాల్సి ఉందని చీఫ్ ఎగ్జామినర్ నరేంద్ర చెప్పారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## ఆరేళ్లుగా ఆగిపోయిన ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతలకు ప్రభుత్వం మోక్షం కల్పించాలి...ఇ.యు

**విజయవాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతలకు ఆరేళ్లుగా వివిధ కారణాలుతో ప్రభుత్వం జాప్యం చేస్తూనే ఉంది.అయితే ఆర్టీసీ అధికారులు పదోన్నతుల ఫైళ్లను ప్రభుత్వానికి పంపుతున్నా, ప్రభుత్వం మళ్లీ వాటిని వెనక్కి పంపడం జరుగుతోంది. దీంతో ఆర్టిసి ఉద్యోగుల పదోన్నతులకు ఇప్పటివరకు మోక్షం దొరకలేదు.ఇప్పటికైనా గౌ: ముఖ్యమంత్రి చొరవ తీసుకొని పదోన్నతలకు మోక్షం కల్పించాలని ఏపిపిటిడి(ఆర్టిసి)ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు,రాష్ట్రప్రధానకార్యదర్శి జి.వీ.నరసయ్య ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి వెజ్ఞప్తి చేసారు. గత నెల 31న ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతులపై ఫైల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వద్దకు వెళ్లినా, ఇంతవరకు పైలు అక్కడనుండి కదల కుండా అక్కడే ఆగిపోయింది. ఆర్టీసి ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు అర్థం చేసుకోవాలి. పదోన్నతుల కోసం ఎదురుచూస్తూనే ఈ ఆరేళ్లలో సుమారు 2000 మంది ఉద్యోగులు రిటైర్ కావడం విచారకరం. కావున వెంటనే పదోన్నతులకు అనుమతులు ఇస్తే ఆర్టీసిలో అధికారులు నుండి క్లాస్‌ఫ్లోర్ ఉద్యోగుల వరకు సుమారు 3000 మందికి పదోన్నతులు లభిస్తాయి. ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుంది.ఆగస్టు 15న ముఖ్యమంత్రి స్త్రీశక్తి పథకం ప్రారంభానికి వచ్చిన సందర్భంగా ఈ పదోన్నతలు పై ఇ.యు రాష్ట్రకమిటీ తరపున లేఖను కూడా ఇవ్వడం జరిగింది. కావున ముఖ్యమంత్రి , రవాణా మంత్రి స్వయంగా చొరవ తీసుకొని ఆర్టీసి ఉద్యోగుల పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఉద్యోగులలో ఉన్న అసంతృప్తిని తగ్గించాలని ఇ.యు నాయకులు విజ్ఞప్తి చేశారు.

## విసన్నపేట లయన్స్ విజన్ కేర్ ఉచిత నేత్ర వైద్య సేవలు



**విస్సన్నపేట,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో విసన్నపేట లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఉచిత నేత్రవచే సేవలు నరసాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నరసాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు డిస్టిక్ చైర్పర్సన్ చైల్డ్ విజన్ కేర్ లయన్ వై శ్రీనివాసరావు ప్రారంభించారు. డి ఎం హాస్పిటల్ పెనమలూరు తమ సహకారం అందించారు. హై స్కూల్ హెచ్ ఎం పి శోభ లత, లయన్స్ డిస్ట్రిక్ట్ గెస్ట్ డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, అధ్యక్షురాలు లయన్ రాయల అరుణకుమారి, కార్యదర్శి టీ జగన్మోహన్ రెడ్డి, కోశాధికారి బి రవి మోహన్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్ సిజెడబ్ల్యూకే బాబు, లయన్ డాక్టర్ వి కిరణ్, కే రామకృష్ణ, క్లబ్ సభ్యులు జువ్వ అప్పారావు, ఫిజియోథెరపీ డాక్టర్ లయన్ ఎం శ్రీనివాసరావు,నందమూరి తిరుమలరావు, లలితా రామకృష్ణ, జె బాబు రాజేంద్రప్రసాద్,మహేష్, టైటాస్, హై స్కూల్ సిబ్బంది పివి రామకృష్ణ అనిల్ ఎన్టీఆర్ జిల్లా వ్యాయామ సంఘ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. 48 గంటలలో నరసాపురం విస్సన్నపేట హైస్కూళ్ళతో పాటు కొండపర్వ గురుకుల పాఠశాల, వేమిరెడ్డిపల్లి హైస్కూల్ నందు కూడా వైద్య సేవలు అందించడం జరుగుతోందని నిర్వాహకులు తెలియజేశారు.

## అమావాస్య రోజులైతే కాలరాత్రులే



**విస్సన్నపేట,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాత కుంట్ల గ్రామం పారిశుధ్యనికి ఆమడ దూరంగా ఉన్నదని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. సిబ్బందికి ఎన్ని విన్నపాలు విన్నవించిన సాకులు చెపుతున్నారని పట్టించుకోవడంలేదని వీధి లైట్లు వెలగడం లేదని డ్రైనేజీ వ్యవస్థ బాగోలేదని అమావాస్య రోజులలో అయితే కాళరాత్రి లేనని గాఢాంధకారంలో విష పురుగుల వలన బిక్కు బిక్కు మంటూ తిరగవలసి వస్తుందని ప్రధాన రహదారులు డ్రైనేజీలు లేకపోవడంతో రోడ్లపై మురుగు నీరు నిల్వలు ఉన్నాయని ఉద్యోగులకు ఎన్నిసార్లు చెప్పినా నెలలు దాటుతున్న గత ప్రభుత్వంలో ఉన్నట్లుగానే ఇప్పుడు కూడా పనిచేయకుండా ఉండటం అలసత్వం వహించడంతో గ్రామపంచాయతీ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యనమందల రవి నియామకం

### -రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు శౌంరి నాగరాజు ప్రకటన



**విజయవాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** కాకినాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ పెదన నియోజకవర్గం ఇంచార్జ్ శౌంరి నాగరాజు ఒక కీలక నిర్ణయం ప్రకటించారు. రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యనమందల రవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సంఘాన్ని గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బలపరిచే దిశగా యనమందల రవి తన పూర్తి శక్తితో పని చేస్తారని నమ్ముతున్నాన. బీసీ లను ఎప్పటికీ రెండో స్థాయి పౌరులుగా చూడాలనే కుట్రలను ఎదుర్కొని, బీసీ హక్కులను సాధించడానికి రవి తన జీవితాన్ని అంకితం చేయాలి. ప్రతి ఒక్క బీసీ వర్గానికి తగిన గుర్తింపు వచ్చే వరకు పోరాటం ఆగకూడదు అని గట్టిగా హెచ్చరించారు. కాకినాడ జిల్లాలో బీసీ ల ఓట్లతో గద్దె ఎక్కిన నాయకులు, అదే బీసీ లను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా బీసీ లు ఎదుర్కొంటున్న అన్యాయం, అణచివేతకు ఇప్పుడు ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది. మమ్మల్ని వంచించి మమ్మల్ని వెన్నుపోటు పొడిచి బీసీ ఓట్లు సొంతం చేసుకున్న నాయకులు ఇకపై బీసీ సంఘం కోపాన్ని ఎదుర్కొనక తప్పదు. కనీస అవసరాలు కూడా తీర్చలేని ఈ జిల్లా నాయకులు, బీసీ ల పట్ల చూపుతున్న పక్షపాతం ఆగకపోతే, రాబోయే రోజుల్లో బీసీ సంఘం ఆధ్వర్యంలో భారీ ధర్నాలు రోడ్ రోకోలు ఆందోళనలు తప్పవు అని గట్టిగా హెచ్చరించారు. బీసీ ల శక్తి ఎప్పుడూ తక్కువ కాదని చరిత్రే చెబుతోంది. కానీ రాజకీయ లాభాల కోసం కొన్ని పార్టీలు, కొన్ని నాయకులు బీసీ లను కేవలం ఓటు బ్యాంక్‌లా ఉపయోగించుకున్నారు. ఇకపై ఆ రాజకీయ నాటకాలు సాగవు. బీసీ లకు న్యాయం జరిగే వరకు బీసీ లకు రాజకీయ ఆర్థిక సామాజిక పరంగా గౌరవం దక్కే వరకు పోరాటం కొనసాగుతుంది" అని బీసీ లకు నినాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి జిల్లా నాయకులు పెంకే రాజు మహిళా అధ్యక్షులు రాయల దుర్గా, వెంకటలక్ష్మి, మోహనకుమారితో పాటు అనేక మంది బీసీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## మైలవరంలో ఘనంగా ఐటి విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### -బోసుబొమ్మ సెంటరులో రాజీవ్ గాంధీ కి నివాళులర్పించిన పార్టీ నేతలు

**మైలవరం,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** భారతదేశం మాజీ ప్రధాన మంత్రి,ఐటి విప్లవ పితామహుడు దివంగత నేత రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు మైలవరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక బోసుబొమ్మ సెంటరులో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆ పార్టీ మైలవరం బ్లాక్ అధ్యక్షులు దోసపాటి గిరిధర్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలో ఆధునికరణ,ఐటీ సంస్థలు నిలపడంలో,పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎంతో అహర్నిశలు కష్టపడిన నేత రాజీవ్ గాంధీ అని తెలిపారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైలవరం పట్టణ అధ్యక్షులు అన్నవరపు దుర్గారావు,నియోజక వర్గ బిసి సెల్ అధ్య క్షులు మననం సుధాకర్, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు శీలం రామకృష్ణ,మండల పార్టీ ఉపాధ్యక్షులు కొత్త గుండ్ల ఆంజనేయులు పార్టీ సీనియర్ నాయకులు బండి చంటి(పొందుగల), అడ్డగిరి ముసలయ్య,శీలం వెంకటరెడ్డి పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రైతులకు వేగవంతంగా రుణాలను అందించాలి

### -కేడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం



**నందిగామ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** రైతులకు వేగవంతమైన రుణాల బట్వాడా చేయాలని మాజీ మంత్రి కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం అధికారులను కోరారు. బుధవారం స్థానిక కేడీసీసీ బ్యాంక్ లో కృష్ణా డీసీసీబీ సమీక్ష సమావేశంలో మాజీమంత్రి,కే డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ పాల్గొన్నారు. నందిగామ మరియు జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలోని ఏడు బ్రాంచ్‌ల మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్ల సమీక్ష సమావేశానికి నెట్టెం రఘురాం అధ్యక్ష వహించారు.ఈ సందర్భంగా రఘు రామ్ మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా మంజూరు చేస్తున్న అన్ని రకాల రుణాలు ఎటువంటి జాప్యం లేకుండా రైతులకు సత్వరంగా అందేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ రుణాల మంజూరులో ఇతర వాణిజ్య బ్యాంకుల కంటే ముందంజలో ఉన్నప్పటికీ, మరింత వేగవంతమైన సేవలు అందించి రైతులకు ఉపయోగకరంగా ఉండాలని ఆయన కోరారు.అలాగే, వ్యవసాయేతర రుణాలు (గృహ నిర్మాణ రుణాలు, గృహ తనఖా రుణాలు, ఉన్నత విద్యా రుణాలు, ఇతర రుణాలు) కూడా మన బ్యాంకు ద్వారా అందుబాటులో ఉన్నందున, వాటి గురించి సరైన ప్రచారం చేసి వ్యాపార విస్తరణకు కృషి చేయాలని సిబ్బందిని సూచించారు.ఈ సందర్భంగా బ్యాంకుకు వచ్చిన రైతులు, వినియోగదారులతో మాట్లాడుతూ బ్యాంకు సేవలపై వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు.ఈ సమావేశంలో బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీ శ్యామ్ మనోహర్, జీఎం శ్రీ రంగబాబు, డిజీఎం శ్రీనివాసులు, ఏజీఎం శ్రీదేవితో పాటు బ్రాంచ్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, సేల్స్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## రైతన్నల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం కృషి

### -వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**నందిగామ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** రైతుల యోగక్షేమం కోసం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (డీసీఎంఎస్) ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్తంగిరాల సౌమ్య, జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ బండి రామకృష్ణ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు, రైతు నేతలు, స్థానిక నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ "రైతన్న బాగుంటేనే సమాజం బాగుంటుంది. పట్టెడన్నం పెట్టే రైతన్న శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం. రైతుల సంక్షేమం కోసం ఆధునిక, సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది," అని అన్నారు. ఈ ఎరువుల విక్రయ కేంద్రం రైతులకు నాణ్యమైన ఎరువులను సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకొచ్చి, వారి ఉత్పాదకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ బండి రామకృష్ణ మాట్లాడుతూ, "ఈ విక్రయ కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన ధరలకు అందేలా చర్యలు తీసుకుంటాం. రైతులకు సాంకేతిక సలహాలు, నీటి మరియు నేల పరీక్షలను ఉచితంగా అందించడం ద్వారా సమతుల వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం," అని తెలిపారు. విధానాలను అమలు చేస్తూ, సూక్ష్మసేద్యం, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహిస్తోందని సౌమ్య గారు వివరించారు. "మునుపటి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసింది.



కానీ, కూటమి ప్రభు ఆర్థిక స్థితిగతులను ఈ ఎరువుల విక్రయ కేంద్రం ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులతో పాటు, సాంకేతిక సహాయం, శిక్షణ కార్యక్రమాలు అందించడం ద్వారా నందిగామ ప్రాంతంలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఈ కేంద్రం దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం రైతులకు కొత్త ఆశలను రేకెత్తించింది, మరియు కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చేస్తున్న కృషిని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రైతన్నలు, స్థానిక రైతులు, రైతు నేతలు, కూటమి నాయకులు, సహకార సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని, ఈ కేంద్రం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.

## ఆటో డ్రైవర్లు నిరసన ర్యాలీ







**కిర్లంపూడి,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వలన ఆటో కార్మికుల జీవనం దెబ్బ తింటుందని కిర్లంపూడి మండలం ఆటో యూనియన్ నాయకులు పేర్కొన్నారు.తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా చేసుకోకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తమ పిల్లల చదువులు కుటుంబ పోషణ భారంగా మారే పరిస్థితి నెలకొందని వారు వాపోయారు.చదువుకున్నా ఉద్యోగం లేక నిరుద్యోగులైమన తామంతా ఆయా రుణ సంస్థల ద్వారా ఆటోలు కొనుక్కుని నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నామని,ఆటోల ద్వారా వేల కుటుంబాలు ఆధారపడి జీవనం సాగించే క్రమంలో , స్త్రీ శక్తి పథకం ద్వారా ఆటో డ్రైవర్ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చేనేత,మత్స్యకారులకు అన్ని రంగాల వారిని కూడా పిలిపించి వారితో మాట్లాడి నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ఈరోజున ఆటో కార్మికులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి అప్పుడు నిర్ణయం తీసుకుని ఉంటే బాగుండేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆటో కార్మికుల కడుపు మంటను అర్థం చేసుకొని ఉపాధి కల్పించాలని డిమాండు చేసారు.ఆటో కార్మికులందరూ కూడా నినాదాలతో ఏనుగు వారి సెంటర్ నుండి మానవహారంగా ఏర్పడి తమ గోడు విన్నవించుకుని అక్కడ నుండి ర్యాలీగా తహాశీల్దారు కార్యాలయంకు చేరి తహాశీల్దారుకు వినత పత్రం అందజేసారు.ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మర్రా చిట్టిబాబు, బర్రె సింహాచలం, ఆదారి కుమార్, మర్రా చిట్టిబాబు, బర్రె సింహాచలం, మల్ల శ్రీను, ఆదారి కుమార్, దుర్గ బాబు, సూరిశెట్టి చిన్న, తాటిపర్తి అప్పన్న ,పండు, కొవ్వుల నాగభూషణం,మురా పెద్ద వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సేవాదళ్ కు వరుసగా ఆరవ సారి ఉత్తమ సేవా పురస్కారం..



**విజయవాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు,ఏ.పీ, ఉపాధ్యాయ సంఘానికి అను బంధముగా పని చేసే ఉపాధ్యాయ సేవాదళ్ విద్యా సామాజిక సేవా విభాగానికి 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రత్యేక సేవా పురస్కారానికి ఎంపికైంది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీ షా ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి.ఉపాధ్యాయ సేవాదళ్ విజయవాడ సిటీ కన్వీనర్ ఈ.వెంకట్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీ షా, చేతుల మీదుగా ప్రత్యేక సేవా పురస్కారాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సేవాదళ్ వ్యవస్థాపకులు జాతీయ కన్వీనర్ డాక్టర్ డి.శ్రీను, మాట్లాడుతూ ఉపాధ్యాయ సేవాదళ్ సేవా విభాగం గత ఆరు సంవత్సరాల నుండి వరుసగా ఉత్తమ సేవా పురస్కారాలను పొందడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయ సేవాదళ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో విద్యా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల బలో పేతానికి విద్యా ప్రమాణాల అభివృద్ధికి పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వ పాఠశాల విజయ భేరి ఉచిత స్టడీ మెటీరియల్ పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అంతే కాకుండా ప్రతీ సంవత్సరం రక్త దాన శిబిరాలు వరద బాధితుల సహాయ కేంద్రాలు ప్లాస్టిక్ పై ఉద్యమాలు మట్టి వినాయకుల పంపిణీ,కలాం యంగ్ సైంటిస్ట్ పురస్కారాలు వంటి చక్కటి కార్యక్రమాల్ని ఉపాధ్యాయ సేవా దళ్ కార్యవర్గం నిర్వహిస్తుందని 40 సార్లు రక్తదానం చేసిన డెమొక్రటిక్ పిఆర్టియు విజయవాడ నగర శాఖ అధ్యక్షులు ఉపాధ్యాయ సేవాదళ్ విజయవాడ సిటీ కన్వీనర్ ఈ. వెంకట్ రెడ్డి ఈ అవార్డుకి ఎంపిక కావటం సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ సేవా పురస్కారాన్ని పొందిన ఈ వెంకట్ రెడ్డి ని దేవానంద్ రెడ్డి సంఘ నాయకులు జి వి ఎస్ పెరుమాళ్లు, నున్న రాంబాబు, పి నాగరాజు, కోట సుందర్ రావు, అర్చన శ్రీనివాస్, యన్ జోజయ్య, యం నాగేంద్ర, పి.సుబ్రహ్మణ్యం, పి కుమార్ రాజా, అక్బర్ పాషా తదితరులు అభినందించారు.

## నరసాపురంలో ముందే వచ్చిన దీపావళి

### -భయభ్రాంతులవుతున్న ప్రజానీకం





**విస్సన్నపేట,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** స్థానిక మండ లంలో నరసాపురం గ్రామంలో దీపావళి మాకు ముందే వచ్చిందని కుక్కలు కోతుల దాడులతో టపాసులు లక్ష్మీ బా ంబులు కాల్చవలసిన పరిస్థితి వచ్చిందని ప్రజలు భయాందో ళనతో తమ ఆవేదనను తెలియజేస్తున్నారు. పసుపులేటి రంగారావును కుక్కలు దాడి చేసి కరవడంతో ఎడమ కాలికి భారీగా గాయాలు కావడం వైద్యం కొరకు విస్సన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సామాజిక కార్యకర్త చింతల ప్రసాదరెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు . ఒకవైపు కుక్కలు మరోవైపు కోతులు దాడులు చేస్తున్నాయని అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పుకు కొందరు జంతు ప్రేమికులు నానా అర్థాలు చెపుతున్నారని ప్రాణం అనేది పాముకు ఉంటుంది దోమకు ఉంటుంది అలా అని నివాసాలలోనికి వెల్కమ్ చెప్పము కదా అని అన్నారు. కరిచే కుక్కలను కోతులను విష పురుగులను వైరస్ వ్యాపింపజేసే దోమలను గ్రామా లకు దూరంగా ఉంచడం తప్పు కాదు కదా అన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలోనూ పాము కాటుకు వానరాలు కుక్కలు కరిస్తే అందించే వైద్యాన్ని ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలి అన్నారు.

## నేరాలుపై సమీక్ష సమావేశం



**తిరువూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** తిరువూరు టౌన్ మైలవరం ఏసీపి వై.ప్రసాదరావు ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో పోలీస్ అధికారులకు నేరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.పాతకేసులు, పెండింగ్ అరెస్టులు, ట్రాఫిక్ సమస్యలు, రౌడీషీటర్లపై నిఘా గురించి సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు..

## నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవం



**తిరువూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** బోసు బొమ్మ సెంటర్ లో పాత వైష్ణవి హాస్పటల్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన మేఘన మెటర్నటీ నర్సింగ్ హెూమ్ ప్రారంభోత్సవ సందర్భంగా హాస్పటల్ విచ్చేసిన డాక్టర్స్ కి స్వాగతం పలికిన డాక్టర్ మురళి కృష్ణ ప్రణవి దంపతులు ప్రముఖ వైద్యులు జై కృష్ణ జయకృష్ణ హాస్పిటల్ అధినేత ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ పెనుమల్లి నాగేశ్వర్ రావు గారు డాక్టర్ వినోద్ బాబు డాక్టర్ మధు కీర్తి డాక్టర్ భానుతేజ హాస్పటల్ సందర్శించి విషెస్ తెలియజేశారు

# నేర పరిశోధనలో ఫోరెన్సిక్ కీలకం!!

టెక్నాలజి సాయంతో కేసులు సత్వరంగా పరిష్కరించాలి
దర్యాప్తులో ప్రాథమిక సాక్షాధారాలు కేసు చేదనలో కీలకం
రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 20 (వార్తాప్రభ ప్రతినిధి)** నేర పరిశోధన మరింత వేగవంతంగా జరిపేందుకు ఫోరెన్సిక్ సైన్స్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఈ మేరకు బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో సీపీ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......నేర పరిశోధనలలో సరికొత్త సవాళ్లయిన సైబర్ క్రైమ్ పరిశోధనలోనూ ఈ ఫోరెన్సిక్ సైన్స్ కీలక పాత్ర వహిస్తుందని అన్నారు. టెక్నాలజీ సాయంతో కేసులు సత్వరంగా పరిష్కరించాలి అని తెలిపారు. దర్యాప్తులో ప్రాథమిక సాక్షాధారాలు కేసు చేదనలో కీలకం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మార్వాడి గో బ్యాక్,తొర్రూర్ లో నిరసన

- 22న తెలంగాణ బందును విజయవంతం చేయాలి
- ఎస్సీవిద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి పంతం విజయేందర్
- టిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు వెలిశాల శ్యామ్



**తొర్రూర్, ఆగస్టు20(వార్తా ప్రభ)**తెలంగాణ రాష్ట్రానికి బ్రతుకుతెరువు కొరకు వచ్చిన మార్వాడీలు, తెలంగాణ లోని హైదరాబాద్ మొండ మార్కెట్లో తెలంగాణ వ్యక్తులపై దాడి ఘటనకు వ్యతిరేకంగా త్వరలో ర్యాలీ ధర్నా చేపట్టారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్సి విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి పంతం విజయేందర్ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ టి ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు వెలిశాల శ్యామ్ అన్నారు తొర్రూర్ లో జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతు ఈనెల 22న మార్వాడీలకు వ్యతిరేకంగా జరిగే బంధు ను విజయవంతం చేయాలని కోరారు ,జీరో, దందా నడుపుతూ నాసిరకం వస్తువులతో వ్యాపారాన్ని నడిపిస్తూ ఆర్థికంగా బలపడి, తెలంగాణ ప్రజల సంస్కృతిని తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తూ తెలంగాణ ప్రజలకు ఉపాధి కల్పించకుండా తమ వ్యాపారాలలో మార్వాడీలకు మాత్రమే చోటిస్తూ తెలంగాణ ప్రజలను తెలంగాణ సంస్కృతిని మనోభావాలను దెబ్బతీస్తున్న మార్వాడీలను మార్వాడి వ్యాపారాలను ప్రభుత్వం తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని హైదరాబాదులో దాడి చేసిన మార్వాడిలపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, తెలంగాణ ప్రజలు చేస్తున్న, మోసపూరిత వ్యాపారాలకు తెలంగాణ ప్రజలకు బలికావద్దని మన ప్రాంత వ్యాపారాలలోనే కొనుగోలు చేయాలని ప్రజలకు తెలియజేశారు, ప్రవీణ్ శేఖర్ శ్వేత శ్రవణ్ ప్రవీణ్ నవ తేజ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# కన్న బిడ్డలను సంపులో పడేసి తల్లి ఆత్మహత్యాయత్నం"

ఇద్దరు పసిపిల్లల మృతి, తల్లిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు



**బాచుపల్లి ఆగస్టు 20 (వార్తాప్రభ)** : నవమాసాలు మోసి, కనిపెంచిన తల్లే చిన్నారుల ఊపిరి తీసింది. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. లక్ష్మీ అనే మహిళ తన ఎనిమిది నెలలు, మూడేళ్ళ వయస్సున్న ఇద్దరు చిన్నారులను ఇంటి ముందు ఉన్న సంపులో పడేసింది. అనంతరం తను కూడా ఆత్మహత్యాయత్నం చేసింది. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న బాచుపల్లి పోలీసులు.. ఇద్దరు చిన్నారులను వెలికతీయగా మృతి చెందినట్లు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం చిన్నారుల మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు లక్ష్మికి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# గణేష్ ముదిరాజ్ సేవలు అభినందనీయం.

- ప్రజలకు అందుబాటులో ఆర్. కె.వై. టీమ్ సేవా కార్యక్రమాలు
- బిజెపి ఇంచార్జ్ ఏం.రవి కుమార్ యాదవ్ అభినందన



**శేరిలింగంపల్లి,ఆగష్టు 20 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం లింగంపల్లి డివిజన్ మసీద్ బండ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆర్.కే.వై టీం ప్రధాన కార్యదర్శి గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని పేదలకు పంపిణీ చేయబోయే ఉచిత గొడుగుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి తదనంతరం నిష్కల్,వికాస్ అనే యువకులను కండువా కప్పి భారతీయ జనతా పార్టీ లోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని నిరుపేదలకు ఉచిత గొడుగుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గణేష్ ముదిరాజ్ నీ అభినందిస్తూ,అలాగే ఇలాంటి ప్రజా సంక్షేమ,సేవా కార్యక్రమాలలో ఆర్.కే.టీమ్ సభ్యులు ఎల్లప్పుడూ మొదటి వరుసలో ఉంటారని కొనియాడారు,వీటితో పాటు కాలనీ లు,బస్తీలలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా,ఎక్కడైనా సమస్య ఉంది అంటే వెంటనే స్పందించి పరిష్కరించేలా చూడాలని కోరారు,మీకు ఎలాంటి సపోర్ట్ కావాలన్న అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు,అన్ని డివిజన్లలోని నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.బుధవారం పార్టీ లో చేరిన నిష్కల్,వికాస్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్,రాజేష్ గౌడ్,జె.శ్రీనివాస్,శివరాజ్,పాపయ్య, పవన్,రాహుల్,హరి,జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వల్లే టెక్నికల్ విప్లవం!!

- దేశ అభివృద్ధికై దూరదృష్ట కలిగిన చిరస్మరణీయనేత
- సంచలనాల సంస్కరణల సంఘుసంస్కర్త
- యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించిన భారతరత్న
- ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటల్ ఉదయ్ రాజ్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 20 (వార్తాప్రభ ప్రతినిధి)** దేశంలో రాజీవ్ గాంధీ వల్లే టెక్నికల్ విప్లవం సాధ్యపడిందని ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటల్ ఉదయ్ రాజ్ కుమార్ అన్నారు. ఈ మేరకు భారతరత్న, దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఉదయ్ రాజ్ మాట్లాడుతూ.....రాజీవ్ గాంధీ భారతదేశానికి ఆధునికతకు నాంది పలికిన దూరదృష్టి కలిగిన నాయకుడని, దేశాన్ని సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లడానికి చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఆయన ప్రవేశపెట్టిన సాంకేతిక విప్లవం, పంచాయతీ రాజ్ వ్యవస్థ, యువతకు అవకాశాలు కల్పించడంలో చూపిన దృక్పథం నేటికీ ప్రేరణనిస్తుందని తెలిపారు. రాజీవ్ గాంధీ దేశంలో సమగ్రాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, యువత శక్తీకరణకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమై ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్, ప్రకాష్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవరుకు మూడు రోజుల జైలు శిక్ష!!

- తాగి వాహనాల నడిపి ప్రమాద కారకులు కావద్దు
- వాహనదారులు 100% ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే
- రామగుండం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ బి.రాజేశ్వరరావు



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 20 (వార్తాప్రభ ప్రతినిధి)**మద్యపానం సేవించి రెండవసారి ఆటో నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన కొల్లూరు ప్రసాద్ అనే డ్రైవర్ కు గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వా మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ప్రకటనలో వివరాలను వెల్లడించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మరో ముగ్గురికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల చొప్పున మొత్తం తొమ్మిది వేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రకటనలో సీఐ వాహనదారులకు పలు సూచనలను చేశారు. తాగి వాహనాల నడిపి ప్రమాద కారకులు కావద్దు అని కోరారు. వాహనదారులు 100% ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందే అని అన్నారు. ప్రమాద రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ట్రాఫిక్ పోలీసులకు వాహనదారులు పూర్తి సహకారం అందించాలని కోరారు. నియమ నిబంధనలను పాటించని వారిపై స్పెషల్ డ్రైవ్ నిఘా ఎల్లప్పుడూ ఉంటుందని హెచ్చరించారు.

# సుజాతనగర్లో మట్టి మాఫియా బరి తెగిస్తోంది.

ఎవరు ప్రశ్నంచినా.. అడ్డుకున్నా అగేదిలేదు ?
అధికార యంత్రం నిమ్మకు నీరెత్తినట్టు పోవడానికి కారణం ఏంటిదో ?





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి** సుజాతనగర్, మండల వ్యాప్తంగా అక్రమంగా మట్టి తరలింపు సాగిపోతోంది. ఎవరు ప్రశ్నంచినా.. అడ్డుకున్నా అగేది లేదన్నట్లుగా యథేచ్ఛగా పెద్ద ఎత్తున జరుగుతోంది సుజాతనగర్లో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అయినా క్షేత్రస్థాయిలో ఉద్యోగులు అటుగా కన్నెత్తి చూడటం లేదు. రాఘవాపురం సుజాతనగర్ శివారు ప్రాంతాల్లో అర్ధరాత్రి పగలు పూట మట్టి అక్రమ రవాణాకు అక్రమార్కులు ఆద్యం పోస్తున్నారు. చూసేవారికి మట్టే అనిపిస్తుంది కానీ అది దొంగిలించే వాడికి లక్షల రూపాయల ఆదాయం తెచ్చి పెడుతుంది. ఇంత తతంగం నడుస్తున్నా ఈ మట్టి అక్రమ రవాణా పై అసలు ఏ శాఖకు అడ్డుకట్ట వేసే అధికారం ఉందనే సందేహం కలుగుతుంది. ఎన్నో మార్లు మట్టి అక్రమ రవాణా పై రెవెన్యూ శాఖకు, ఇరిగేషన్ శాఖకు పోలీస్ శాఖకు స్థానిక నాయకులు ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఏ శాఖ కూడా సక్రమంగా స్పందించకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అని అంటున్న ప్రజలు. రాత్రి పగలు వేళల్లో లారీలు, టిప్పర్ల, ట్రాక్టర్లు ద్వారా మట్టి తరలింపుతో పల్లెలు ప్రశాంతత కోల్పోతున్నాయి.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సర్వే నిర్వహించాలి-కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ ఆగస్టు 20 (వార్తాప్రభ)** జిల్లాలో వరద బీభత్సానికి డ్యామేజ్ అయినా వివరాలు,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మెడికల్ క్యాంప్ ,సానిటేశన్, తదితర వాటి పై సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలో పలు ప్రాంతాల్లో వరదలు ఏర్పడి నష్టాలు సంభవించాయి.ఈ నేపథ్యంలో వరద నష్టాల సర్వే అంచనాల పై సమగ్ర అవగాహన కోసం జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం క్యాంప్ కార్యాలయం నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈటెలికాన్ఫరెన్స్‌లో ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్,అదనపు కలెక్టర్,ఆర్డీఓ, సంబంధిత జిల్లా,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సర్వే నిర్వహించి అంచనాలు తయారు చేయాలనీ, పునరుద్ధరణ చర్యలు, అవసరమైన సహాయం అందించడం పై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. అలాగే,సౌర విద్యుత్ సంస్థాపన కోసం జిల్లాలోని ప్రభుత్వ భవనాల సర్వే పై కూడా సమీక్ష నిర్వహించి, అనుసరించాల్సిన పద్ధతుల గురించి సూచనలు ఇచ్చారు.అధికారులు ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు చురుగ్గా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి జిల్లాలో వర్షానికి దెబ్బతిన్న పంటలను,రోడ్లు,తదితర వాటి అంచనాలను వేగవంతంగా పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని సూచించారు

## వార్తా ప్రభ హైదరాబాద్

# ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేవైఎం చురుకుగా పని చేయాలి.

బిజెపి ఇన్చార్జ్ రవి కుమార్ యాదవ్ పిలుపు



**శేరిలింగంపల్లి,ఆగష్టు 20 (వార్తాప్రభ)**:మియాపూర్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్,గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,నియోజకవర్గ ఇంచార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ సమక్షంలో యువకులు నిష్కల్,వివేక్ భారతీయ జనతా పార్టీలో చేయడం జరిగింది.భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు పునికి పుచ్చుకొని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యలపై పోరాటం బీజేవైఎం కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని పార్టీలో చేరిన యువకులకు రవికుమార్ యాదవ్ సూచించారు.ఈకార్యక్రమంలో రాజేష్ గౌడ్,శ్రీనివాస్,శివరాజ్,పవన్ కుమార్ యాదవ్ పాపయ్య,రాహుల్,హరి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సమస్యల సాధనకై సత్యాగ్రహ దీక్ష!!

- "లోకల్ బాడీ ఎలక్షన్స్"లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- ఎంపీ ఆర్.కృష్ణయ్య పోరాటానికి పిడికిలి బిగించి మద్దతు ఇవ్వండి
- వాల్ పోస్టర్ ఆవిష్కరణలో పొలవేణి నరేష్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 20 (వార్తాప్రభ ప్రతినిధి)**బీసీ సమస్యల సాధనకై ఎంపీ ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష ఈనెల 25వ తేదీన చేపడుతున్నట్లు, దీక్షకు సంబంధించిన వివరాలను వాల్ పోస్టర్ ఆవిష్కరణలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు పొలవేణి నరేష్ వెల్లడించారు. బుధవారం సత్యాగ్రహ దీక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈనెల 25వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ఎంపీ ఆర్ కృష్ణయ్య చేపట్టబోతున్న సత్యాగ్రహ దీక్షకు అన్ని వర్గాల ప్రజలు పిడికిలి బిగించి మరి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, అన్వేష్, కృష్ణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సీఎంపై దాడి.. ప్రజాస్వామ్యంపై దాడి..!

సీఎం పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి.
- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నడికూడ రఘునాథ్ యాదవ్



**షాద్ నగర్, ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి** దేశ రాజధాని ఢిల్లీ సీఎం రేఖాగుప్తాపై దాడిని షాద్నగర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నడికూడ రఘునాథ్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమన్నారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో ముఖ్యమంత్రి వంటి ప్రజా ప్రతినిధిపై ఇలాంటి ఘోరమైన దాడులు జరగడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో విభేదాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి కాని అఘాయిత్యాలకు పాల్పడటం తగదు. ముఖ్యమంత్రిపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లే. ఇలాంటి చర్యలు అంగీకారయోగ్యం కావన్నారు.దాడి వెనుక ఉన్న అసలు కారణాలు తక్షణమే వెలుగులోకి తేవాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మరియు పోలీసు విభాగాన్ని డిమాండ్ చేశారు.

# దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**హుస్నాబాద్ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి** హుస్నాబాద్ లో మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. నేడు భారతదేశం సాంకేతికంగా అభివృద్ధి చెందుతుందంటే దానికి రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో చేసిన సంస్కరణలే దోహదం చేశాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇప్పుడు ఆయన కుమారుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలన్నారు.

# ఎడిటోరియల్

## అమిత్ షా బిల్లులతో లాభమా? నష్టమా..?

పీఎం, సీఎం, మంత్రులు తీవ్ర నేరారోపణలకు పాల్పడితే వాళ్లను తొలగించేలా కేంద్ర ప్రభుత్వం 3 రాజ్యాంగ సవరణ బిల్లులను లోక్ సభలో ప్రవేశ పెడుతోంది. వీటి ప్రకారం కీలక పదవుల్లో ఉన్న ప్రధాని, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్రాల మంత్రులు.. ఇలాంటి వాళ్లెవరైనా ఐదేళ్లకు పైబడి శిక్ష పడే కేసుల్లో అరెస్ట్ అయి 30 రోజుల పాటు జైల్లో ఉంటే 31వ రోజు వాళ్ల ఆటోమేటిక్ గా పదవి కోల్పోతారు. 30 రోజులలోపు అలాంటి రాజకీయ నేరస్థులు రాజీనామా చేయాలి. లేకుంటే పదవిని కోల్పోవడం ఖాయం. ఇలా చేయడం ద్వారా రాజకీయ నాయకులు నేరాలకు పాల్పడకుండా ఉంటారు. నేరం చేయాలంటే భయపడతారు. పదవులు దక్కవేమోననే ఆందోళన ఉంటుంది. పదవుల నుంచి తొలగించే అధికారం కేంద్ర స్థాయిలో రాష్ట్రపతి, రాష్ట్రస్థాయిలో గవర్నర్కు ఉంటుంది. ఇంతకుముందు నేరం రుజువైతేనే శిక్ష పడే వీలుండేది. అప్పటివరకూ ఇలాంటి వాళ్లు పదవులు అనుభవిస్తూ ఉండే వాళ్లు. కానీ ఇప్పుడు అలా వీలు కాదు. ఈ బిల్లులు చట్టరూపం దాల్చితే రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం ఎక్కువ కావచ్చు. ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం. నేరారోపణ ఎదుర్కొంటున్న రాజకీయ నేతలపై కేంద్రం కక్ష సాధించే అవకాశం ఉండొచ్చు. ఈ కేసులకు సంబంధించి న్యాయస్థానాలు 30 రోజుల లోపు తీర్పు వెల్లడించకపోతే రాజకీయ నాయకులు బలైపోతారు.

## 22న శ్రీ భవాని గ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- బహుముఖ సేవా కార్యక్రమాలు నిర్వహణ
- శ్రీ భవాని గ్యాస్ కంపెనీ అధినేత గద్దె శ్రీహరిబాబు




**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 20: (వార్తా ప్రభ ప్రతినిధి)** సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 22వ తేదీన ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు శ్రీ భవాని గ్యాస్ కంపెనీ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు శ్రీ భవాని గ్యాస్ కంపెనీ అధినేత గద్దె శ్రీహరి బాబు చెప్పారు. బుధవారం విద్యాధరపురం లోని శ్రీ భవాని గ్యాస్ కంపెనీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 22వ తేదీన పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉచిత వైద్య శిబిరంలో భవాని హాస్పిటల్స్, బ్లోసమ్స్ హాస్పిటల్స్ సౌజన్యంతో ప్రజలకు జనరల్, ఆర్థో, చిల్డ్రన్స్ విభాగాల్లో వైద్య సేవలను అందజేయడం జరుగుతుందన్నారు. నిష్ణాతులైన వైద్యులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వైద్య సేవలను అందజేస్తారని చెప్పారు. అలాగే పక్కనే ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు గంటల వరకు మహిళలకు వెజిటబుల్ వంటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని చెప్పారు. నాలుగు నుంచి ఆరు గంటల మధ్య సమయంలో వంట గ్యాస్ వాడకంపై అదే ప్రాంతంలో మహిళలకు సేఫ్టీ క్లినిక్ నిర్వహిస్తామని చెప్పారు. అలాగే భవానిపురం, విద్యాధరపురం లోని నాలుగు ముఖ్య ప్రాంతాల్లో ఉచిత గ్యాస్ స్టవ్ సర్వీస్ శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తామని వివరించారు. అదే రోజు సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల సమయంలో భవానిపురం లోని నేతాజీ హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించి బహుమతులను అందిస్తామని శ్రీ హరి బాబు వివరించారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు శ్రీ భవాని గ్యాస్ కంపెనీ వద్ద జరిగే బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కె. పార్థసారథి, డిఎస్ఓ పాపారావు, భారత్ గ్యాస్ టెరిటరీ మేనేజర్ వేణుగోపాల్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని బహుమతులను అందజేస్తారని వివరించారు. రాష్ట్రంలోని భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని శ్రీ హరి బాబు కోరారు.

## సైకిల్ను బహుమతిగా అందజేసిన కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు నాగేశ్వరరావు.

పేదలకు సహాయపడాలనేదే కళ్ళే లలిత ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేదలకు సహాయ పడాలన్నదే కళ్ళే లలిత ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.కళ్ళే లలిత ట్రస్ట్ ప్రతి నెల పేదలకు అన్నసమారాధన నిర్వహించడం జరుగుతుందనిఈక్రమంలో నిరు పేద కుటుంబానికి చెందిన ఓతండ్రి తన కుమార్తె చదువు అవసరతల కోసం సైకిల్ కావాలని ట్రస్ట్ డైరెక్టర్ సీతామహాలక్ష్మీ హరీష్ దంపతుల దృష్టికి తీసుకెళ్లారు.అందుకు స్పందించిన ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు బుధవారం సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలోని కళ్ళే ట్రస్ట్ కార్యాలయంలో సదరు వ్యక్తి కుటుంబానికి సైకిల్ను వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత మా కుటుంబం నుండి దూరం అయి 46నెలలు కావస్తున్నది.ఐనప్పటికీ పేదలను ఆదుకోవాలని ఆలోచనతో ప్రతి నెల ఇక్కడ అన్నసమారాధన నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే కరోనా సమయంలో అనేక మంది బాధితులకు అండగా నిలుస్తూ బియ్యం నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు.బుడమేరు వరద సమయంలో అనేకమందికి భోజన సదుపాయాలు కలిగించి, బియ్యం సరుకులు అందజేశామని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు జయదుర్గా, మేఘవాణి తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరుకు అడ్డున్న అడ్డంకులన్నీ తీసేయండి

- నగరంలో మొక్కల పెంపకం శాతం పెంచండి
- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ యం ఆదేశాలు







**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బుడమేరుకు అడ్డున్న అడ్డంకులన్నీ తీసేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. బుధవారం ఉదయం తన పర్యాటనలో భాగంగా కృష్ణలంక, ఇన్నర్ రింగ్ రోడ్డు రామవరప్పాడు బుడమేరు వంతెన, 33 తూములు, గుణదల గేటు, భరతమాత కాలనీ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బుడమేరు లో తీస్తున్న పూడికలలో భాగం గా భరతమాత కాలనీలో లాంగ్ ప్రోక్లైమర్ తో తీస్తున్న వ్యర్థాలను పరిశీలించి, బుడమేరు కాలువ చిట్టచివరి వరకు ఎటువంటి అడ్డంకులు లేకుండా, నీటి ప్రవాహం ఉండేటట్టు అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్రిడ్జ్ ల వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను బోట్ల సహాయంతో తొలగిస్తున్న పని తీరును పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులు డ్రోన్ తో బుడమేరు ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. బుడమేరు కాలువ ఇరువైపుల ఉన్న ఎలక్ట్రిసిటీ పోల్స్ ప్రమాదకరమైన స్థితిలో ఉన్నాయని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు, ఏపీ సీపీడీసీఎల్ వారికి లేఖ రాయాలని చీఫ్ ఇంజనీర్ అని ఆదేశించారు. మరోవైపు విజయవాడ నగరంలో పెరుగుతున్న కాలుష్యం, జనాభా కి తగ్గట్టుగా మొక్కల శాతాన్ని పెంచాలని, రోడ్డులకు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని, ఖాళీగా ఉన్న డివైడర్ల పైన మొక్కలను మార్చాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన నారా చంద్రబాబునాయుడు గారి సంకల్పమైన హరితాంధ్రప్రదేశ్లో భాగం గా విజయవాడ నగరాన్ని హరిత విజయవాడ గా మార్చాలని. ప్రజలకు ఆరోగ్యకరమైన గాలిని అందించాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ జూనియర్ శ్రీనివాసరెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింధూర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**పెడన ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి**పెడన పట్టణ చుట్టుపక్కల గ్రామాలలో గూడు లేక నివసిస్తున్న పేదలుకు సుఖీభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ జరిగింది. ఇటీవల కురిసిన వర్షాల వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్న సుఖీభవ ఫౌండేషన్ చైర్మన్ అద్దంకి నాగ శంకర్ సుమారు 40 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొంకేపూడి పిఏసిఎస్ అధ్యక్షుడు కట్టా నాగరాజు వ్యాపారవేత్త సాగర్, పెడన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండూరి సుబ్రహ్మణ్యం సభ్యులు తదితరులు ఉన్నారు.

## తెలుగు మాస్టారు నాగరాజు కి గిడుగు రామమూర్తి పురస్కారం



**జి.కొండూరు ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి:** కవి తెలుగు పండితులు జి.కొండూరు గ్రామానికి చెందిన డా. పెద్దగమళ్ళ నాగరాజు మాస్టారు గిడుగు రామమూర్తి పురస్కారాన్ని మంగళవారం రాత్రి విజయవాడలో అందుకున్నారు.తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆంధ్రప్రదేశ్ వారి జాతీయ కవి సమ్మేళనంలో ఈ అవార్డును నాగరాజు మాస్టరు కి అందజేశారు.తెలుగు భాషా విశిష్టత సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ విశిష్ట సేవలను అందిస్తున్న నాగరాజు మాస్టర్ కు తెలుగు భాషా దినోత్సవ జాతీయ శతాధిక కవి సమ్మేళనం పురస్కరించు కొని అక్షర అభినందనలతో ఈ పురస్కారం అందజేస్తున్నట్లు సంస్థ సీఈవో యు.వెంకటరత్నం జాతీయ కన్వీనర్ డి. ఉషారాణి తెలియజేశారు.గిడుగు రామమూర్తి పురస్కారాన్ని అందుకున్న నాగరాజు మాస్టర్ నిఉపాధ్యాయులు, పలు ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినందించారు.ఉభయ తెలుగు రాష్ట్రాలనుంచి పలువురు కవులు గాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లో యూరేకా ఎంటర్టైన్మెంట్ క్లబ్ ప్రారంభం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్)లో బుధవారం ఏ ఐ %డ% ఎమ్ ఎల్ విభాగం ఆధ్వర్యంలో యూరేకా ఎంటర్టైన్మెంట్ క్లబ్ను ఘనంగా ప్రారంభించారు. ఈ యూరేకా క్లబ్ కళాశాల విద్యార్థుల సృజనాత్మకత, వినోదం, సాంస్కృతిక ప్రతిభనుప్రోత్సహించేందుకు ప్రత్యేక వేదికగా నిలుస్తుంది. భవిష్యత్తులో సంగీత, నాట్య, నాటకం, హ్యూమర్ మరియు ప్రదర్శనలపైశిక్షణా కార్యక్రమాలు, పోటీలు, మరియు ఈవెంట్లు నిర్వహించనున్నది. ముఖ్య అతిథిగా గాయకుడు, రిద్ధమ్బ్యాండ్ వ్యవస్థాపకుడు సుబాష్ ఎలిసాల పాల్గొని, కళల శక్తి, సంగీతంలోని భావనలపై, మరియు యువతలోఉన్న అపార ప్రతిభపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. అనంతరం ఆయన ప్రత్యేక సంగీత ప్రదర్శన తో సభను ఉర్రూతలూగించారు. విద్యార్థులు సంగీతంతో మమేకమై ప్రత్యేక అనుభూతిని పొందారు. కార్యక్రమంలోకళాశాల సెక్రటరీ డాక్టర్ సి.ఎ. చిట్టా అమర్ సుదీర్ , ట్రెజరర్ కాజా రాఘవయ్య , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ఎస్. శరవణ కుమార్ , ఏ ఐ ఎమ్ ఎల్ హెచ్ డి వి. నవ్య శ్రీ, పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఒక ప్రత్యేక ఆకర్షణగా కారు షో కూడా నిర్వహించారు. ఈ షోలోవివిధ మోడళ్ల కార్లు, మోడిఫైడ్ వాహనాలు ప్రదర్శించబడ్డాయి, ఇది విద్యార్థులకి ఆవిష్కరణ, డిజైన్, మరియు ఆటోమోటివ్ట్రెండ్స్ పట్ల ఆసక్తిని పెంచింది. ఈ కార్యక్రమంలో యూరేకా క్లబ్ అధికారిక లోగోను ఆవిష్కరించడంతో పాటు, క్లబ్కుసంబంధించిన ప్రత్యేక వెబ్సైట్ను కూడా లాంఛనంగా ప్రారంభించారు.

## సెల్ఫ్ డిఫెన్స్ పై మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల పై విధ్యార్థినీ విధ్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శక్తి టీం బృంధాలు.

- యువతకు/పిల్లలకు అర్ధమయ్యేలాగా చిన్న చిన్న అవగాహనా వీడియోలు
- నగరంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్న ఇంటర్ సెప్టర్ మరియు యాంటీ నార్కోటిక్ /ఈగల్ టీం బృందాలు
- మహిళలకు "శక్తి" యాప్ ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న శక్తి టీం







**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళలు మరియు బాలికల యొక్క రక్షణ కొరకు కల్పించబడుతున్న మహిళా చట్టాలను గురించి మహిళలకు, విధ్యార్థినీ విధ్యార్థులకు శక్తి యాప్, అత్యవసర సేవలైన కీలకమైన టోల్-ఫ్రీ నెంబర్ లపై విస్తృతంగా అవగాహన కల్పించడంపై నగర పోలీసులు ఓ యజ్ఞం లా చేపట్టారు. తద్వారా శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ఆపద సమయాలలో ప్రజలకు మేము ఉన్నాం అనే భరోసా కల్పించాలనే సదుద్దేశంతో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత పర్యవేక్షణలో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనరేట్ పరిదిలోని శక్తి టీం బృంధాలు, మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి నగరంలోని వివిధ ప్రదేశాలలో మహిళలకు మరియు బాలికలకు వారి రక్షణకు కల్పించబడిన మహిళా చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. అదే విధంగా అనుమానిత ప్రదేశములపై నిఘా పటిష్టం చేయడంతోపాటు విరివిగా ఆయా ప్రదేశాలను తనిఖీ చేయడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారిని అదుపులోకి తీసుకోవడంతో వారికి మత్తు పధార్ధాలను సేవించడం వలన కలిగే అనార్ధాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది.ఈ నేపధ్యంలో బుధవారం నగరంలోని వివిద పాఠశాలల నందు విద్యార్థినీ విద్యార్ధులకు ఆపద సమయాలలో ఏ విధంగా తమని తాము రక్షించుకోవాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ( సెల్ఫ్ డిఫెన్స్) గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల గురించి, ఈవ్ టీజింగ్ చేయడం వలన కలిగే నష్టాల గురించి, ఎల్.హెచ్.ఎం.ఎస్., సి.సి.కెమెరాల వలన ఉపయోగాలు, సోషల్ మీడియా మరియు సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పొక్సో యాక్ట్ గురించి, డైయల్ 112 , మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం మొదలగు అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.అదే విధంగా 19 తేదీన ఇంటర్ సెప్టర్, యాంటీ నార్కోటిక్ /ఈగల్ టీం బృంధాల వారు నగరంలోని వివిధ ప్రదేశాలలో తనిఖీలను నిర్వహించి 128 మంది వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం మరియు వారిలో 57 మంది అనుమానిత వ్యక్తులను మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైజ్ ద్వారా తనిఖీ చేయడం జరిగింది. ఓపెన్ ప్రదేశాలలో మద్యం సేవించిన 13 మందిని అదుపులోనికి తీసుకుని తగు చర్య నిమిత్తం వారిని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో వివిద ప్రదేశాలలోని 7 పాన్ షాప్ /బడ్డీ కోట్లను తనిఖీ చేయడం జరిగింది. లేడీస్ హాస్టల్స్ సమీపంలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు.

## మచిలీపట్నం పరాస్పేట ఆంజనేయస్వామి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారం



**మచిలీపట్నం ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి** మచిలీపట్నం, బుధవారం నగరంలోని పరాసుపేట ఆంజనేయస్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సువర్చలా సమేత శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం ఆలయ పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులకి మంత్రి కొల్లు రవీంద్ర శుభాకాంక్షలు తెలిపారు.చైర్మన్ గా ఆలపాటి రమేష్ ,పాలకవర్గ సభ్యులుగా ఐలా నాగేశ్వరరావు, మోపర్తి ఉమాదేవి, విశ్వనాథపల్లి నాగరాజు, నందిపాముల శ్రీనివాస్, జంపని కనకదుర్గ రాజేష్, మానేపల్లి ఉషారాణి ,అర్చకులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా అగ్నిహోత్రం బద్రీనాథ్ ప్రమాణ స్వీకారం చేయడం మంత్రి వర్షం వ్యక్తం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గొర్రెపాటి గోపీచంద్, లంకిశెట్టి బాలాజీ, బాబాప్రసాద్,గడ్డం రాజు, లోగి శెట్టి స్వామి , వంక వెంకటేశ్వరరావు కోస్తా మురళి మహమ్మద్ బాషి, శ్రీరామచంద్రమూర్తి ఆలయ కార్యనిర్వహణ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అమ్మ మహా కావ్యము



అమ్మ మహా కావ్యము
అజరామరం త్యాగము
ఎన్నిసార్లు విన్నా
అతి నవ్యాతి నవ్యము
అమ్మ పిలుపు మధురము
అది శ్రవణానందము
ఎన్నిమార్లు తలచినా
ఉండును క్రొత్తదనము
అమ్మ అనే శబ్దము
అందుంది మహత్యము
వింటే బహు పుణ్యము
జీవితమిక ధన్యము
అమ్మ మది సున్నితము
జాగ్రత్త అవసరము
విరిగిన ఏమాత్రము
అతుకు కొనుట కష్టము

**గద్వాల సోమన్న**
9966414580

## దివంగత దాసరి శేష సాయి ప్రియాంక సేవలు ఆదర్శనీయం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలగ, బలిజ, కాపు జెఏసి రాష్ట్ర కన్వీనర్ దాసరి రాము కుమార్తె దాసరి శేష సాయి ప్రియాంక సంస్మరణసభ బుధవారం గుంటూరు లో జరిగింది. కార్యక్రమంలో శేష సాయి ప్రియాంక సేవలు పలువురు కొనియాడారు. ఆమె చిత్రపటానికి పూలు వేసిన జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం నాయకులు తిరుపతి అనూష సురేష్ నివాళులు అర్పించారు. వారితో పాటు జనసేన పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఐటి కోఆర్డినేటర్ మంతాపురం రాజేష్, తిరిగనరి మురళీకృష్ణ మరియు జనసేన నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

## విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఉదయం నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, జక్కంపూడి కమ్యూనిటీ హాల్ వద్ద డెంగీ, మలేరియా నివారణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఇంటి లోపల, పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో లార్వా గుర్తింపు నిర్మూలించి, వ్యాధుల సంక్రమణ పై అవగాహన కల్పించారు.మలేరియా, డెంగ్యూ వ్యాధులకు కారకాలైన దోమల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వ్యాప్తికి కారకాలైన దోమల ప్రబలకుండా వాటి వ్యాప్తిని అరికట్టాలన్నారు.మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు ,పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని కమిషనర్ అన్నారు. దోమల రకాలు, జీవిత చరిత్ర, వాటి నివారణకు తీసుకునే చర్యలు ,దోమల నివారణకు ఉపయోగించే యంత్ర సామాగ్రి ,డ్రోన్లు కటింగ్ మిషన్లు తదితర సామాగ్రి ప్రదర్శనను పరిశీలించారు. సమావేశంలో ప్రజలతో దోమల నివారణకు తీసుకునే చర్యలు, ఫ్రైడే డ్రైడే కార్యక్రమ ఆవశ్యకత, దృఢ సంకల్పంతో మలేరియా, డెంగ్యూ పారద్రోలుతాం అని ప్రతిజ్ఞ, నినాదాలు చేయించారు.ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం దానిలో ప్రజలందరూ భాగస్వాములు అవ్వడం ద్వారా మలేరియా , డెంగ్యూ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు మనమందరం కంకణ బద్ధులై ఉండాలని, అధికారులు, యంత్రాంగం సమర్థవంతంగా కార్యక్రమం అమలుచేసి ప్రజల్లో మార్పు తీసుకురావడం ద్వారా ఈ వ్యాధులు నుండి రక్షణ పొందవచ్చును అని అన్నారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. యం సుహాసిని, నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఇన్చార్జి జోనల్ కమిషనర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, బయాలజిస్ట్ కామేశ్వరరావు అధికారులు, సిబ్బంది,హెల్త్ అసిస్టెంట్లు,ఏ.ఎన్.ఎమ్ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రాకిరణ్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21(వార్తా ప్రభ ప్రతినిధి):**భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి 81 వ జయంతి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కొండపల్లి బి కాలనీవద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్ర కిరణ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం కేక్ కట్ చశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి. దేశ సమగ్రతను కాపాడే క్రమంలో ఆయన ప్రాణాలు అర్పించారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడేలా తీర్చిదిద్దిన మహానేత రాజీవ్ గాంధీ అని అన్నారు.ఎంతో కష్టపడి 75 సంవత్సరల భారత చరిత్ర లో దేశాన్ని అబివృద్ధి చేసి ,ఎన్నో పరిశ్రమలు స్థాపించి, ఎంతో మంది యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే, ఈ నరేంద్ర మోడీ - అమిత్ షా లు వారి ఆర్థిక మిత్రుల కోసం దేశాన్ని సర్వనాశనం చేసే విధంగా పని చేయటం మన భారతీయుల దురదృష్టమని బొర్రా కిరణ్ అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ గొంది సురేష్,చెరుకూరి హరికృష్ణ,అక్కల ప్రసాద్,చెరుకు ఆనందరావు,రాగల రాము,పోరిటిగడ్డ బుజ్జి,కాంగ్రెస్ పార్టీ నాయకులుతదితరులు అభిమానులు పాల్గొన్నారు.

# ఆస్తి వివాదాలు తగ్గించేందుకు స్వామిత్వ సర్వే



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఆర్థిక లిక్విడిటీని పెంచుతూ కచ్చితమైన భూ రికార్డులను అందించడం ద్వారా ఆస్తి వివాదాలను తగ్గించేందుకు స్వామిత్వ సర్వే నిర్వహిస్తున్నట్లు డీపీవో లావణ్య కుమారి తెలిపారు. మండల పరిధిలోని మూలపాడు గ్రామ పంచాయతీలో జరుగుతున్న స్వామిత్వ పనితీరును బుధవారం ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రణాళిక, ఆదాయ సేకరణను క్రమబద్ధీకరించడం, అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్తి హక్కుల గురించి నివాసితులకు తెలియజేయడం ఈ పథకం లక్ష్యమన్నారు. సామాజిక, ఆర్థిక సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి ఈ ఆస్తి సర్వే కార్యక్రమం అని చెప్పారు. అనంతరం తడి, పొడి చెత్త సేకరణ ఎలా జరుగుతుందో గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మనోజ్, పంచాయతీ కార్యదర్శి పి.అనిల్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి, ఆయిల్ పామ్ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే.



**చల్లపల్లి / అవనిగడ్డ: ఆగష్టు 20(వార్తాప్రభ ప్రతినిధి)**కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల, కృష్ణా జిల్లా ఉద్యాన శాస్త్రవేత్త, డా. వి. మంజు వాణి, చల్లపల్లి, వక్కలగడ్డ గ్రామాలలో క్షేత్ర సందర్శన చేశారు. ప్రస్తుత కాలంలో కురుస్తున్న వర్షాలకు కృష్ణా జిల్లాలోని వివిధ దశల్లో ఉన్న ఆయిల్ పామ్, వరి పంటలను పరిశీలించడం జరిగింది. ఆయిల్ పామ్ పంటలో 800 గ్రా. యూరియా 1.25 కేజీ సూపర్ 700 గ్రా పొటాష్ 125 గ్రా మెగ్నీషియం సల్ఫేట్ మరియు 25 గ్రా బోరాను ప్రతి మొక్కకు వేయవలసిందిగా తెలిపారు. వరి పంట పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు నీట మునిగినా బతికే అవకాశం ఉంది. పిలకల దశలో వరి పంట మునిగితే నీరు బయటకు తీసిన తరువాత ఎకరానికి 20 కిలోల యూరియాం20 కిలోల పోటాష్ అదనంగా వేసుకోవాలి. దీని వలన మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుంది. కోలుకున్న తర్వాత కుళ్ళు తెగులు రాకుండా లీటరు నీటికి 1గ్రా కార్బెండజిం లేదా 2 గ్రా కార్బెండజిం ం మాంకోజెబ్ కలిసిన మిశ్రమం గానీ పిచికారీ చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త కృష్ణవేణి, వివిఎ హరిత , రైతులు పాల్గొన్నారు.

# గుర్తింపు కార్డు ఉంటేనే వీధి లో వ్యాపారం చేసుకునేందుకు అనుమతి

- వీధివిక్రయదారులకు గుర్తింపు కార్డు, వెండింగ్ సర్టిఫికెట్ జారీ చేయండి
- విజయవాడ నగర పలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలు




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుర్తింపు కార్డు ఉంటేనే వీధి లో వ్యాపారం చేసుకునేందుకు అనుమతని, వీధివిక్రయదారులకు గుర్తింపు కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్లు జారీ చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అధికారులను ఆదేశించారు. వీధివిక్రయదారుల చట్టం 2014 ప్రకారం విజయవాడ నగరంలో వివిధ రకాల వీధి వ్యాపారములు చేస్తున్న వీధి వ్యాపారస్తులందరు గుర్తింపు కార్డు, వెండింగ్ సర్టిఫికెట్లను పొందవలెనని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. విజయవాడ పట్టణంలోని మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు వార్డు సంక్షేమ అభివృద్ధి కార్యదర్శిల ద్వారా సర్వేలో పాల్గొన్న ప్రతి వీధివిక్రయదారులు గుర్తింపు కార్డు వెండింగ్ సర్టిఫికెట్ పొందుటకు 200 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఈ రుసుము కమిషనర్ విఎంసి టౌన్ వెండింగ్ కమిటీ పేరుతో ఉన్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ విజయవాడ బ్రాంచ్ ఖాతా నెంబర్. 010101000025000, %×ఖీూజ జశీఁవశీఁవ : ×ూదీూ%0000101 నకు జమచేసి చెల్లించి తగు రసీదు / చలానా / కౌంటర్ ఫాయిల్ లను, యు పి ఐ ద్వారా పేమెంట్ చేయువారు ఫోన్ స్క్రీన్ షాట్ ప్రింట్ కాపీ లను యు.సి.డి విభాగము నందు, వి.యం.సి కార్యాలయములో సమర్పించవలెనని కమిషనర్ అన్నారు.గుర్తింపు కార్డు ఉంటేనే వీధిలో వ్యాపారం చేయగలరని, లేనిచో వీధి లో వ్యాపారం చేసుకునేందుకు అనుమతి ఉండదని, వీధి వ్యాపారస్తుల సర్వేలో పాల్గొని గుర్తింపు కార్డు కోసం ?200 రుసుము విజయవాడ నగరపాలక సంస్థ వారికీ చెల్లించవలెనని కమిషనర్ అన్నారు.

# ధాన్యం సేకరణకు పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలి

**- డీకే బాలాజీ**

**మచిలీపట్నం ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి** జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించుటకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ధాన్యం సేకరణ పై సన్నాహక సమావేశాన్ని సంబంధిత అధికారులతో నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించుటకు అన్ని ఏర్పాట్లు ఇప్పటినుండే పకడ్బందీగా చేయాలన్నారు. జిల్లాలో రైతులు ప్రస్తుతం వరి నాట్లు వేశారని, వరి కోతలు కోసి నవంబర్ మొదటి వారానికి పంట చేతికి వస్తుందన్నారు. ఆ సమయానికి రైతు సేవా కేంద్రాలు, మిల్లర్లు, గోనె సంచులు, రవాణా చేసే వాహనాలు అన్ని కూడా సంసిద్ధంగా ఉండాలన్నారు. గత సంవత్సరం లో జరిగిన విధంగా రైతులకు ఈ సారి ఇబ్బందులు మళ్లీ పునరావృతం కారాదన్నారు. గత ఏడాది అంచనా వేసిన దానికంటే కొద్ది సమయంలోనే అధికంగా ఉత్పత్తి రావడం, వరద నీరు వలన కొంత ఇబ్బంది కలిగిందన్నారు. వాటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ధాన్యం సేకరణకు చాలా కట్టుదిట్టంగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని మిల్లర్లతో సమావేశం నిర్వహించి దాన్యం సేకరణకు సహకరించాలని కోరాలన్నారు. వారు సహకరించక పోయిన పక్షంలో చుట్టుపక్కల ఉన్న జిల్లాల మిల్లర్లతో కూడా ముందుగానే సంప్రదించి



వారిని సిద్ధం చేసుకోవాలన్నారు.జిల్లాలోని రైతులకు కూడా ధాన్యం సేకరణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి రైతు, రైతుసేవ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయాలన్నారు. ఎఫ్ సి ఐ గోదాములో కూడా ధాన్యం నిల్వలు ఉంచుకునేందుకు ముందుగానే అనుమతులు పొందాలన్నారు. ధాన్యం రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలను సమకూర్చుకునేందుకు ముందుగానే వాహన యజమానులతో సమావేశం నిర్వహించాలని, ఆ వాహనాలకు తప్పనిసరిగా జిపిఎస్ ఏర్పాటు చేసుకోవాలన్నారు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ప్రతినిధులు, పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు సిబ్బంది ముందుగా సమావేశమై ధాన్యం సేకరణకు పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, డి ఎస్ ఓ మోహన్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, జిల్లా సహకార అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిరు ప్రాయం నాటి మిత్రమా... అందుకో.... ఈ చిరు సహాయం





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అనారోగ్యంతో బాధపడుతున్న నాటి సహ విద్యార్థి నేటి జీవన పోరాట యోధునికి చిన్ననాటి స్నేహితులు వైద్య ఖర్చులకు ఆర్థిక చేయూత అందించారు.2002వ సంవత్సరం నుండి 2007 వరకు రామ రాజ్య నగర్ జి ఎన్ ఆర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు గొప్ప మనసు తో మానవతా దృక్పథాన్ని చూపించారు. ఈ విద్యార్థులతో కలిసి చదువుకున్నటువంటి ఒక విద్యార్థి సంవత్సరం క్రితం మెదడుకు సంబంధించి అనారోగ్యానికి గురికాగా. విధి వైపరీత్యం వల్ల మూత్రపిండాల సమస్య కూడా తోడై అతను నడిపే ఆటో వృత్తి కూడా మూలనబడటంతో కుటుంబ నిర్వహణ భారంగా మారిపోయింది. ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందుతున్నప్పటికీ సుమారు లక్ష పైగా ఖర్చుగాక ఇంకా ఇప్పటికి నెలకి 20 వేల రూపాయలకు మందులు వాడాల్సి రావడం, ఇద్దరు చిన్నపిల్లలు, భార్య చిన్న చిన్న పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నడపడం. ఆ కుటుంభాన్ని విధి రాత పొరపాటు వల్ల చాలా దయనీయంగా తయారై ఇబ్బందులు పడుతున్నారు. ఈ కుటుంబం పరిస్థితి తెలుసు కున్న విద్యార్థులందరూ కలిసి అప్పట్లో ఈ పాఠశాలలో చదవటం, ఇటీవల ఈ విద్యార్థులందరూ పాఠశాలలో ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్న సందర్భంలో మిత్రుడికి సహాయం చేయాలని ఒక ఆలోచనకు వచ్చి అప్పటికప్పుడు మిత్రులందరూ సుమారు 30 వేల రూపాయలు మిత్రుడు వైద్య ఖర్చుల నిమిత్తం ఇచ్చి తమ దాతృత్వాన్ని చూపించారు. సుమారు 20 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్నాం అనే ఆత్మీయ బంధంతో ఈరోజు ఇబ్బందుల్లో ఉన్నటువంటి తమ మిత్రుడు ఏ నరసింహ రెడ్డి కోసం తమ ఆర్థిక పరిస్థితులు అంత స్థిరం కాకపోయినప్పటికీ తమ స్థాయిలో వారం రోజుల్లో 30 వేల రూపాయలు సేకరించి మిత్రుడు కుటుంబానికి అందించారు. ఆ విద్యార్థి బృందంలో మిత్రులు అందరూ కలిసి ఈ మొత్తం అందచేశారు..ఈ కార్యక్రమంలో బాధితుని సహ చరులుటి సాయిరామ్, పి జక్రయ్య, సీ హెచ్ ఆనంద్, బి మోహన్, చాల అనిల్ కుమార్, రాము, శ్రీను, ప్రవీణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరిన శబ్దాలతో ద్విచక్ర వాహనాలు నడుపుతూ - సైలెన్సర్లు మార్చితే సహించేది లేదు.. జిల్లా ఎస్పి






**మచిలీపట్నం ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి** మచిలీపట్నం పురవీధుల్లో కొంతమంది యువత మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడుపుతూ ఎదుటి వారికి సైతం ప్రాణహాని కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారు. అంతేకాక అధిక శబ్దాలతో సైలెన్సర్లు మార్చుతూ అత్యధిక శబ్దాలను వినియోగిస్తూ శబ్ద కాలుష్యానికి పాల్పడుతూ రహదారులపై బీకర వాతావరణన్ని సృష్టిస్తున్నారు. అలాంటి వారి ఆటలకు కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం చెక్ పెట్టింది. అందులో భాగంగా గత కొన్ని రోజులుగా బందరు పట్టణంలో ట్రాఫిక్ సిఐ నున్న రాజు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ల నిర్వహించి ద్విచక్ర వాహనదారులు వాహనాలకి ఉన్న సైలెన్సర్లు తీసివేసి సైలెన్సర్లను మాడిఫై చేసి అధిక శబ్దాలతో సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు గురి చేస్తున్న సుమారు 1,50,000/- విలువ కలిగిన 100 వాహనాల సైలెన్సర్లను తొలగించి మరో మారు వినియోగించకుండా రోడ్డు రోలర్ సహాయంతో స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు పర్యవేక్షణలో బందరు డిఎస్పి సిహెచ్ రాజా, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరీత్యా నేరం అని శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం నియంత్రణతో పాటు ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికంగా శబ్దం చేసే ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించమన్నారు. సైలెన్స్ లో మోడీపై చేసిన వాహనాలను గుర్తించి వాటిని ధ్వంసం చేసావని తెలిపారు. వాహనాలు కొనుగోలు చేసే సమయంలో ఆర్డిఓ నిబంధనల ప్రకారం సైలెన్సర్ ఉంటుంది అయితే కొంతమంది వ్యక్తులు శబ్దం పెరిగే సైలెన్సర్లను మార్చి శబ్ద కాలుష్యాన్ని పెంచుతున్నారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను తొలగించి అధిక సౌండ్ వచ్చే సైలెన్సర్లను మార్చినట్లయితే వాహనదారుడు తో పాటు మార్పు చేసిన మెకానిక్ పై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణానికి, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా శబ్ద కాలుష్యం సృష్టించే వాహనంపై ఎంవీఐ యాక్ట్ 1988 సెక్షన్ 190(2) ప్రకారం పోలీసుల పాటు రవాణా శాఖ అధికారులు కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# 12 వ సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎన్ సి హెచ్ శ్రీనివాస్




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉద్యోగ,కార్మికుల హక్కుల కోసం - కనీస వేతనం 26 వేలు అమలు సాధనకై నిరంతరం పోరాడే సిఐటియు 12 వ ఎన్టీఆర్ జిల్లా మహాసభలు కొండపల్లి లో సెప్టెంబర్ 13,14 తేదిలో జరుగుతున్న నేపథ్యంలో కార్మికులంతా ఐక్యంగా పోరాటాలు - భవిష్యత్తు ఉద్యమాలు నడిపే బలమైన శక్తి తోర్పాటు కై జరిగే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిత్యం ఆందోళనా పోరాటాలు నిర్వహిస్తున్నది. కార్మిక హక్కులు, సంక్షేమంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల, దేశీయ పరిశ్రమల రక్షణ, స్వావలంబన కోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తున్నది. సంస్కరణల పేరిట పడుతున్న భారాలపై ప్రజానీకాన్ని చైతన్యవంతం చేస్తున్నది. అంగన్వాడీ లకీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీతాలు పెంచాలని, ఆశాలకు , మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వర్కర్స్ కీ జీతాలు పెంచాలని, మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ - వారి పిల్లలకి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం చోరవ చూపాలని డిమాండ్ చేశారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ మార్చి కార్మికులను కట్టుబానిసలుగా చేస్తున్నది. దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులన్నింటినీ అమ్మేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. మన రాష్ట్రంలోని అతి పెద్దదైన ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ను ముక్కలు చేసి అమ్మాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నది. విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ చేతుల్లో పెట్టేందుకు విటిపియస్ బోర్డు హాస్పిటల్ ప్రైవేటీకరణ తక్షణమే అపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎ వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎ విఠల్ రావు, మండల కార్యదర్శి యం మహేష్, మండల ఉపాధ్యక్షులు కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా పదోన్నతులు.



**మచిలీపట్నం ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి** కృష్ణా జిల్లా పరిషత్ కార్యాలయాలలో పనిచేయుచున్న సీనియర్ అసిస్టెంట్లు ఆరుగురికి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా బుధవారం పదోన్నతి కల్పించిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారికా రాము. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కన్నమనాయుడు , ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆనంద్ కుమార్, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్రవ్యాప్తంగా పలువురు పీపీలు, ఏపీపీలపై ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలు.

## నిబంధనలు ఉల్లఘించినందుకు పీపీలు, ఏపీపీలుగా ఉన్న 17 మంది లాయర్లపై వేటు.

**అమరావతి, ఆగస్టు 20** :(వార్తా ప్రభ ప్రతినిధి రాష్ట్రవ్యాప్తంగా పలు కోర్టుల్లో చేసే ఇద్దరు పీపీలు, 15 మంది ఏపీపీల తొలగింపు.క్రమశిక్షణా చర్యల్లో భాగంగా తొలగించాలని పీపీ డైరెక్టర్ సిఫార్సు మేరకు వేటు. కర్నూలు సెషన్స్ కోర్టులో పీపీ వెంకటరెడ్డిపై వేటు వేసిన ప్రభుత్వం.. ఒంగోలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టులో పీపీ సుంధర, కర్నూలు జిల్లా ఆత్మకూరు కోర్టులో అసిస్టెంట్ పీపీ అసిఫ్ ఆలీ ఖాన్, కర్నూలు నాలుగో అడిషనల్ జిల్లా సెషన్ కోర్టు ఏపీపీ ప్రకాశ్‌రెడ్డి, కర్నూలు అడిషనల్ ఏపీపీ కోర్టులో ఏపీపీ బాల రంగస్వామి లను తొలగించారు. అదేవిధంగా లిఅనంతపురం జిల్లా గుత్తి నాలుగో అదనపు జిల్లా కోర్టులో ఏపీపీ సుదర్శన్‌రెడ్డి,కడప ఏడో అదనపు జడి కోర్టులో ఏపీపీ మొఘల్ ఎస్మిన్ బేగం,కడప జిల్లా 6వ అడిషనల్ అండ్ డిస్టిక్ సెషన్స్ కోర్టులో ఏపీపీ ప్రతాప్ కుమార్‌రెడ్డి,మదనపల్లి కోర్టులో ఏపీపీగా ఉన్న వి.జయనారాయణ రెడ్డి,రాయచోటి ఐదో అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్స్ కోర్టులో ఏపీపీ టి.జగన్మోహన్ రెడ్డి, లిమచిలీపట్నం అడిషనల్ జడ్జి కోర్టులో ఏపీపీ సియాద్రి చిన్నారావు, గుడివాడ 11వ అదనపు డిస్ట్రిక్ సెషన్స్ కోర్టులో ఏపీపీ షేక్ రెహ్మాతుల్లా ను తొలగించారు. లిగుంటూరు అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ కోర్టులో ఏపీపీ పల్లపు కృష్ణ,గుంటూరు నాలుగో అసిస్టెంట్ జడ్జి కోర్టులో ఏపీపీ జోత్స్న,గుంటూరు 12వ జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టులో ఏపీపీ బొద్దు కోటేశ్వరరావు లపై వేటు బడింది. నెల్లూరు అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఏపీపీ ప్రసాదరావు నాపై వేటు పడింది.తదుపరి చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ప్రాసిక్యూషన్స్ కు ప్రభుత్వం ఆదేశించింది.

# ముప్పు ప్రాంతాలలో శాస్త్రవేత్తల సందర్శన మరియు రైతులకు సలహాలు...



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 20( వార్త ప్రభ )** కె.వి.కె గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.అచ్యుతరాజు మరియు శాస్త్రవేత్తలైన పి.ఎన్. శివప్రసాద్, ఎన్. రాజశేఖర్, బుధవారం అధిక వర్షపాతం ముప్పు ప్రాంతాలైనా పెనుగంచిప్రోలు మండలం లోని సనగపాడు, వెంకటాపురం గ్రామాలు క్షేత్ర సందర్శనలు చేయడం జరిగినది. ఇందులో భాగంగా వరి పొలాలు, పత్తి పంట సందర్శన చేయడం జరిగింది.

**వరిలో తీసుకోవలసిన జాగ్రత్తలు.**నీట మునిగిన పొలాలు త్వరగా పుంజుకోవడానికి 20 కిలో యూరియా ం 15-20 కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పైపాటుగా వేయాలి. తరువాత లీటరు నీటికి 2 గ్రా. కార్బెండిజం ం మాంకోజెబ్ కలిపి పిచికారీ చేయాలని.
పిలకలు కట్టే దశలో నీరు బయటకు తీసిన వెంటనే ఎకరాకు 20 కిలోల యూరియా ం 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పైపాటుగా వేయడం వల్ల పంట త్వరగా పుంజుకుంటుంది మరియు నష్టం చాలా వరకు తగ్గుతుందని, ఈ వాతావరణం లో ఆశించే తెగుళ్ళ నివారణకు లీటరు నీటికి 1 గ్రా. కార్బెండిజం లేక 2 గ్రా. కార్బెండిజం ం మాంకోజెబ్ కలిపి పిచికారీ చేయాలి. డ్రోన్ లను ఉపయోగించడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం లో పిచికారీ చేసే అవకాశం ఉన్నది.
**ప్రత్తి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు....** పంట నుండి నిలబడి ఉన్న అదనపు నీటిని తీసివేయాలి.ఎండ వున్న సమయంలో పొటాషియం నైట్రేట్ (కనొ 3) లేదా 19:19:19 ఆకులపై వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. అనుకూల పరిస్థితులు పునరుద్ధరించబడిన తర్వాత, పూత మరియు పిందె దశలో వున్న పంటకు ఎకరాకు 20 కిలోల యూరియా మరియు 15-20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ( ఎం ఓ పి) కలిగిన ఎరువులను బూస్టర్ మోతాదులో పై పాటుగా వేయాలి. ముందు జాగ్రత్త చర్యగా, 90 రోజుల పంటలో కాయ తెగులును నివారించడానికి కాపర్ ఆక్సీక్లోరైడ్ (సీ ఓ సీ) 600 గ్రా/ఎకరానికి పిచికారీ చేయాలి. ఏపుగా పెరిగే దశలో (45 రోజుల వయస్సు ఉన్న పంటకు), ఆకుల మీద వచ్చే మచ్చ తెగుళ్ళను నివారించడానికి కార్బెండజిమ్ ం మాంకోజెబ్ మిశ్రమాన్ని 2.5 గ్రా/లీ పిచికారీ చేయాలని రైతులకు తెలియజేశారు..

# సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందజేత



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 20( వార్త ప్రభ )** ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కృషితో వచ్చిన లక్ష డబ్బైవేలు చెక్కును పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన పెద్ది మోహన్ రావు కు మరియు 20,000 వరికల ప్రమిల చెక్కును మాజీ జడ్పిటిసి గింజపల్లి శ్రీదేవి బుధవారం అందజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీస్ కు మార్ హైస్కూల్ చైర్మన్ సముద్రాల రామారావు నల్లపునేని కొండ గుగులోతు రమేష్ కంభం చిరంజీవి బాడిశ మెరయ్య కోయ రామకృష్ణ ఓరికల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల రూపాయలు పెట్టి కొన్న ప్లాట్ల పై కబ్జారాయుళ్ల కన్ను..

*-స్థానిక బడాబాబుల అండతో ఫ్లాట్ యజమానులపై ఇబ్బందులు...*



**కాప్రా సర్కిల్, ఆగష్టు 20** (వార్త ప్రభ)కాప్రా మున్సిపల్ పరిధిలోని మల్లాపూర్, గోకుల్ నగర్ లో భూమి తనదేనని కోట్ల రూపాయల విలువచేసే భూమిని కొన్నానని ఆవుల చందు మీడియాతో వెల్లడించారు. తనను స్థానిక పోలీసులు, రాజకీయ నాయకులు అనవసరమైన విషయాలతో ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు మీడియాతో వెల్లడించారు. పోలీస్ సిబ్బంది, స్థానిక నాయకులు కలసి తీవ్రమైన ఇబ్బందులు పెడుతున్నారని, ఎన్నిసార్లు పై అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ మేడ్చల్ కౌన్సిల్ మెంబర్ సంగిశెట్టి రవీందర్ సాగర్ మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ జిపిఏ తయారుచేసి భూములను కబ్జా చేస్తున్న కబ్జాకోరుల నుండి బాధితులను విముక్తి చేయాలంటూ అధికారులను మీడియా ముఖంగా కోరుతున్నట్లు ఆయన తెలిపారు. 1968 లో గోకుల్ నగర్ లో 34 ఎకరాలలో 408 ఫ్లాట్లతో లేఔట్ చేయడం జరిగిందన్నారు. స్థానికులు ఆ ఫ్లాట్లను అప్పుడే కొనుగోలు చేయడం జరిగిందని, ఆన్లైన్ లేకపోవడం వల్ల కొన్ని ఫ్లాట్లను సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఇక్కడ కొనుగోలు చేశారని, అందులో 30 ఫ్లాట్ల వరకు మిగిలిపోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఆ రోజుల్లో ఆన్లైన్ లేకపోవడం వల్ల ఆ ఫ్లాట్ల పైన సిపిఐ పార్టీకి చెందిన పలువురు వ్యక్తులు దేగల్లాగా కన్నువేసి కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆ ఫ్లాట్లను వీరు ప్రజలను మోసం చేసి, నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి, ఫోర్జరీ సంతకాలతో అక్రమంగా విక్రయిస్తున్నారని అన్నారు. ఈ కబ్జాలకు స్థానికంగా ఉండే మున్సిపల్ అధికారులకు, స్థానిక పోలీసులకు అబద్ధాలు చెప్పి వారిని ఉపయోగించుకోవడం విస్మయానికి గురి చేసిందన్నారు. స్థానికంగా ఉండే పలుకుబడిని ఉపయోగించుకొని ముగ్గురు వ్యక్తులు కోట్లు దండుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులు, పోలీసులు కబ్జా దారులు చెప్పే తప్పుడు సమాచారాన్ని నమ్మకుండా, న్యాయబద్ధంగా ప్లాట్ లను కొనుగోలు చేసిన యజమానులకు వాటిని అప్పగించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం కూడా తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో కాంగ్రెస్ పెద్దలు చెబుతున్న ప్రజాపాలన అంటుంటే స్థానికంగా ఉన్నటువంటి టిఆర్ఎస్ నాయకులు తన అనుచరులతో ప్లాట్ యజమానులను డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ ప్లాట్ కు సంబంధించిన యజమాని కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్న స్థానిక ఎస్సై పోలీస్ స్టేషన్ కి రావాలి అంటూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన వాపోయారు. స్థానికంగా ఉన్నటువంటి కార్పొరేటర్ గతంలో చేసినటువంటి గోకుల్ నగర్ లేఅవుట్ లో కొన్ని ప్లాట్ లకు సంబంధించిన యజమానులు ఇక్కడ లేకపోవడంతో అదే అదును చూసుకొని పోలీస్ శాఖతో కలిసి ప్లాటు కొనే వ్యక్తుల పై అక్రమ కేసులు బనాయిస్తూ డబ్బులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పత్రిక సమావేశంలో బాధితుడు ఆవుల చందు, వేముల శ్రీనివాస్ సింగిశెట్టి బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో స్థిరమైన వ్యర్థ నిర్వహణ, వనరుల పునరుద్ధరణ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనలో కీలక పాత్ర

**విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సమాధానం.**

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20** :(వార్తా ప్రభ ప్రతినిధి) దేశంలో స్థిరమైన వ్యర్థ నిర్వహణ, వనరుల పునరుద్ధరణ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు కలిసి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం , భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ బుధవారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.భారత ప్రభుత్వ విభాగాల మద్దతుతో గాజు, ప్లాస్టిక్‌లు, ఇ-వ్యర్థాలు, లోహాలు , ఇతర సేంద్రీయేతర ఘన వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడానికి అనేక ఆధునిక సాంకేతికతలు అభివృద్ధి చేయబడ్డాయని, ఈ సాంకేతికతలు స్థిరత్వాన్ని ప్రోత్సహించడం, పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం, వ్యర్థ వనరుల సమర్థ వినియోగాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నాయని, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీస్ కింద ప్రాజెక్టులకు రూ.44.72 కోట్లు కేటాయించిందని, అందులో రూ.40.09 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి బదులిచ్చారు. సిఎస్ఐఆర్ అనుబంధ ప్రయోగశాలలకు సాంకేతిక అభివృద్ధి కోసం రూ.71.12 కోట్లు కేటాయించిందని, ఎంఈఐటివై సర్క్యులర్ ఎకానమీ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రూ.165.28 కోట్ల విలువైన ప్రాజెక్టులు ఆమోదించి, అందులో 46.06 కోట్లు విడుదల చేసిందని, వాణిజ్యీకరణలో భాగంగా సిఎస్ఐఆర్ ప్రాజెక్టులు రూ.12.72 కోట్లు, ఎంఈఐటివై మద్దతు ప్రాజెక్టులు రూ.16.50 కోట్లు ఆదాయం సాధించాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం వినూత్న రీసైక్లింగ్ సాంకేతికతలను పరీక్షించి ధృవీకరించడానికి పలు పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించిందని, వడోదర గతి శక్తి విశ్వవిద్యాలయంలో 5 టీపీడీ సోలార్ ప్రీ-హీటెడ్ పైలట్ ప్లాంట్ మున్సిపల్ ఘన వ్యర్థాలను ప్లాస్టో-ఫ్యూయల్‌గా మార్పిడి చేస్తుందని, ముంబై ఐసీటీలో వెహికిల్-మౌంటెడ్ ప్లాస్టిక్-టు-ఫ్యూయల్ కన్వర్షన్ యూనిట్ రోజుకు 100 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాల ప్రాసెసింగ్ చేస్తుందని, ఐఐటి మద్రాస్ జీరో-డిశ్చార్జ్ ఈ-వేస్ట్ రికవరీ ప్లాంట్ 100 కిలోల పిసిబిలను ప్రాసెసింగ్ చేస్తుందని, సిఎస్ఐఆర్- ఎన్ఎంఎల్ లిథియం ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీల రీసైక్లింగ్ పైలట్ ప్లాంట్, డెహ్రాడూన్ సిఎస్ఐఆర్- ఐఐపీ రోజుకు ఒక టన్ను సామర్థ్యంతో ప్లాస్టిక్ వ్యర్థాలను డీజిల్‌గా మార్చే సౌకర్యం ఉందని, సిఎస్ఐఆర్ - సిఆర్ఆర్ఐ రోడ్డు నిర్మాణంలో స్టీల్ స్లాగ్ వినియోగం టాటా స్టీల్, జెఎస్డబ్ల్యు, ఏఎంఎన్ఎస్ ఇండియా, ఆర్ఐఎన్ఎల్, ఎన్ హెచ్ఎఐ , బిఆర్ఓ సహకారంతో ప్రాజెక్టులు పనిచేస్తున్నాయని కేంద్రమంత్రి వివరించారు.

# స్త్రీ శక్తి సూపర్ సిక్స్ పథకానికి మహిళల నుండి విశేష స్పందన

**మహిళలకు నిజమైన వరంగా మారింది**

**జనసేన పార్టీ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్**





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 20 :** (వార్తా ప్రభ ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రారంభమైన స్త్రీ శక్తి %-% సూపర్ సిక్స్ పథకం మహిళలకు నిజమైన వరంగా మారిందని జనసేన పార్టీ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ అన్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ వద్ద మహిళలను కలుసుకుని వారితో ప్రత్యక్షంగా మాట్లాడిన ఆయన మాట్లాడుతూ "స్త్రీలు శ్రీ శక్తి సూపర్ సిక్స్ పథకానికి బ్రహ్మరథం పడుతున్నారు. ఈ పథకం మహిళలకు అండగా నిలుస్తోంది. అందుకే కూటమి ప్రభుత్వానికి మహిళలు గట్టి మద్దతు ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలకు వస్తున్న అదరణ చూసి ఓర్వలేకపోతుంది. అందుకని ప్రజల దృష్టిని మళ్లించేందుకు అమరావతిని వరద ముంచేసింది. విజయవాడలో బుడమేరు పొంగిపొర్లుతుంది. పొన్నూరు ముంచేశారంటూ వైసీపీ నాయకులు, వారి అనుకూల మీడియా దుష్ప్రచారం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండా ఎగురవేసేందుకు వీలు పడని జగన్ రెడ్డికి... అక్రమాలు, అవినీతి చేసి జైలులో ఉంటున్న నిందితులను, గంజాయి బ్యాచ్ ని, బెట్టింగ్ సర్వం కొల్పోయిన వారిని పరామర్శించేందుకు మాత్రం వీలు కుదురుతుంది. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు జగన్ రెడ్డి పూనుకున్నాడు. జగన్ రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసిన మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే అవకాశం అయితే లేదు.. ప్రజలు సైతం నమ్మే స్థితిలో లేరు. జగన్ రెడ్డి ఇప్పటికి అయితే కళ్లు తెరిచి అసెంబ్లీకి వెళ్లాలి.. ప్రజా సమస్యలపై మాట్లాడాలి.. అవసరం ఉన్న సమయంలో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యుడు సమ్మెట రాజా నాయుడు, విజయవాడ జనసేన నాయకులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి : ఎస్, ఐ, రమణారెడ్డి




**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 20** :(వార్తా ప్రభ ప్రతినిధి లక్ష్మీదేవిపల్లి/కొత్తగూడెం ( ) గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్ లైన్ లో అనుమతి తీసుకోవాలని లక్ష్మీదేవిపల్లి ఎస్, ఐ, రమణారెడ్డి సూచించారు. గణేష్ విగ్రహం ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ వెబ్‌సైట్ లో పూర్తి వివరాలను నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదే విధంగా విద్యుత్ శాఖ అనుమతితో మండపాల నిర్వాహకుల ఫోన్ నెంబర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్‌లను వినియోగించాలన్నారు. గణేష్ దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల వద్ద విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రతిరోజు పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారన్నారు.

# ఎన్టీటీపీఎస్ హెచ్పీ పెట్రోల్ బంకులో నిధుల స్వాహా

**కేసు నమోదుచేసి విచారిస్తున్న పోలీసులు**

**సమగ్ర విచారణ చేయాలని కో-ఆపరేటివ్ సభ్యుల డిమాండ్**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్టీటీపీఎస్ కో-పరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే హెచ్పీ పెట్రోల్ బంక్ లో పెద్ద మొత్తంలో నిధులు స్వాహా పర్వం ఆలస్యంగా వెలుగు చూసింది. ఇందులో పనిచేసే ఒక ఉద్యోగి నగదు మాయం చేసాడని ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు అందింది. మరోవైపు బంక్ లో పని చేస్తే వ్యక్తి కనిపించకుండా పోయాడంటూ ఆయన భార్య ఈనెల 8న ఫిర్యాదు చేసింది. దీంతో ఇబ్రహీంపట్నం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆ కేసుతో బంక్లో పనిచేస్తున్న మరో కీలక వ్యక్తి మిస్సయిన వ్యక్తి నిధులు స్వాహా చేశాడంటూ మరో ఫిర్యాదు చేశాడు. బంక్ లో మాయమైన నగదు భారీ స్థాయిలో ఉండొచ్చని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఏరోజు లెక్కలు ఆరోజు ఎందుకు తేల్చకుండా ఉన్నారనే సందేహాలు వ్యక్తమ వుతున్నాయి. ఇంత మొత్తంలో నగదు స్వాహా ఆ వ్యక్తి ఒక్కడే ఎలా చేయగలిగాడు. ఇందులో ఎంత మంది పాత్ర ఉందనే అంశాలు తేల్చాల్సి ఉంది. బంక్లో నిధుల స్వాహాపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎన్టీటీసీఎస్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉద్యమాలకు ఊపిరిపోసిన కడప కోటిరెడ్డి



నీరు మనది, గాలి మనది, అయితే తెల్లదొరల పాలనలో జీవితాలు గడపాల్సిన దౌర్భాగ్యపు పరిస్థితుల్లో దేశం నెలకొని ఉ 0డేది. మనపైనే పెత్తనం చెలాయిస్తూ వారు దర్జాగా పాలన సాగించేవారు. ఎన్నో నరకయాతనలు అనుభవించాల్సిన పరిస్థితులు వుండేవి. బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడేందుకు ఎన్నో సంవత్సరాలు పట్టింది. ప్రజలు స్వేచ్ఛాజీవితం గడిపేందుకు ఎంతోమంది మహనీయులు జైలు జీవితం గడిపారు. మహాత్మాగాంధీ మొదలుకుని నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాశ్ చంద్రబోస్, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ లాంటి ఎందరో నేతలు స్వాతంత్ర్యపోరాటంలో ముందుకు సాగారు. ఇందులో భాగంగా కడపజిల్లా నాయకులను గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనావుంది. జిల్లాకు చెందిన పలువురు సమరయోధులు తాము సైతం అంటూ స్వాతంత్ర్య పోరాటంలో ముందుకుసాగారు. కోటి రెడ్డి, ఆదినారాయణరెడ్డి, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, రామసుబ్బారెడ్డి, రామశాస్త్రి, ఎద్దుల ఈశ్వరరెడ్డి, టేకూరు సుబ్బారావు, దేవిరెడ్డి రామకృష్ణారెడ్డి, హనుమంతరావు తదితరులు ఎంతోమంది ఉన్నారని చెప్పడంలో సందేహంలేదు.

**జైలు జీవితం గడిపిన కోటిరెడ్డి :**మదనపల్లె తాలూకా మొలకలచెరువు గ్రామంలో 1886లో జన్మించిన కడప కోటిరెడ్డి 1911లో లండన్కు వెళ్లి, 1914లో బారిస్టరుగా ఇండియాకు వచ్చారు. 1937లో కడప నియోజకవర్గం నుంచి స్వరాజ్య పార్టీ అభ్యర్థిగా ఎన్నుకోబడ్డారు. పార్టీ ఆదేశాలమేరకు పదవికి రాజీనామాచేసి వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొని జైలుకెళ్లారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా జైలు జీవితాన్ని అనుభవించి 1945న విడుదలయ్యారు. గాంధీ స్ఫూర్తితో స్వాతంత్ర్యసమరంలో ముందుకు సాగారు.

**క్విట్ ఇండియాను ముందుకు తీసుకెళ్లిన సారాయణరెడ్డి:** కడప జిల్లా టి.సుండుపల్లెలో మధ్యతరగతి రైతు కుటుంబంలో ఆదినారాయణరెడ్డి జన్మించారు. 1938లో పట్టభద్రులయ్యారు. కళాశాల చదువు ముగిసిన తరువాత రాజకీయాల్లో ప్రవేశించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. వ్యక్తి సత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రారంభించి 500మందిని సత్యాగ్రహానికి సిద్ధపరిచారు. 1947లో సత్యాగ్రహం చేసి అయిదు నెలల జైలుశిక్ష అనుభవించారు. 1942లో సెప్టెంబర్లో అరెస్టై 1945వరకు ఏలూరు జైలులో శిక్ష అనుభవించారు.

**గాంధీజీ ఉపన్యాసాలను అనువదించిన గాడిచెర్ల:**రాష్ట్ర రాజకీయ ఉద్యమానికే కాక మరెన్నో ప్రజా ఉ ద్యమాలకు శ్రీకారం చుట్టిన ఉద్యమ కారుడు గాడిచెర్ల హరిసర్వోత్తమరావు అని చెప్పవచ్చు. అప్పట్లో ఎంతో కఠినమైన జైలు జీవితాన్ని అనుభవించిన ఆయన గాంధీజీ కడప పర్యటనలో ఆయన ఉపన్యాసాలను అనవదిస్తూ వచ్చారు. ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు.

**రామసుబ్బారెడ్డి ఇంట్లో బసచేసిన గాంధీ:** పులివెందుల తాలూకా కోవరగుంటపల్లెలో జన్మించి పలువురికి ఆదర్శప్రాయుడిగా నిలిచిన వ్యక్తి రామసుబ్బారెడ్డి. కడపలో వకీలుగా జీవితాన్ని ఆరంభించిన ఆయనకు స్వాతంత్ర్య ఉద్యమాలు స్ఫూర్తినిచ్చాయి. సత్యాగ్రహంలో పాల్గొని ప్రభుత్వ దృష్టిలో పడ్డారు. ప్రభుత్వం అరెస్టుచేసి ఏడాదిపాటు జైలులో నిర్బంధించింది. 1945లో అస్వస్థతకు గురై మృతిచెందారు. కడప ఏడురోడ్ల కూడలి సమీపంలోని ఆయన ఇంటిలో మహాత్మాగాంధీ కడపకు వచ్చినప్పుడు బసచేసేవారు.

**గాంధీ ప్రభావంతో కాంగ్రెస్లో చేరిన ఎద్దుల ఈశ్వర్రెడ్డి:** జమ్మలమడుగు తాలూకా పెద్దపసుపుల గ్రామంలో 1915లో జన్మించిన ఎద్దుల ఈశ్వర్రెడ్డి 1934లో అనంతపురం కాలేజిలో బి.ఏ పూర్తిచేశారు. కాంగ్రెస్లో చేరి దళితసేవ, మద్యపాన నిషేధం, వయోజన విద్య కార్యక్రమాలు ప్రారంభించారు.

సి. రాజారెడ్డి,సీనియర్ పాత్రికేయులు, కడప

# ఆక్వా రంగానికి అన్ని విధాల అండగా నిలుస్తాం

**సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుందాం**

**అందరం కలిసి సమస్యల పరిష్కారానికి కృషిచేద్దాం**

**రష్యా, యూరోపియన్ యూనియన్ మార్కెట్ పై ప్రత్యేక దృష్టి!**

**ఆక్వా రైతులకు పవర్ టారిఫ్ లు తగ్గింపుపై చర్చించి నిర్ణయం**

**ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో మంత్రి నారా లోకేష్**



**ఉండవల్లి,ఆగస్టు 20** :(వార్తా ప్రభ ప్రతినిది రాష్ట్రంలో ఆక్వా రంగానికి అన్ని విధాల అండగా నిలుస్తామని, సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుందామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో రాష్ట్రంలో ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్, వ్యవసాయ, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ భేటీలో ఆక్వా ఎగుమతి దారులు, ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, రైతులు, ఫీడ్ కంపెనీ, హేచరీస్ యజమానులు, అధికారులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారం కోసం సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వేలాది మంది ఆక్వారంగంపై ఆధారపడి ఉన్నారు. ఈ రంగం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ఇప్పటికే ఆక్వా ఎగుమతులపై అమెరికా 25శాతం సుంకాలను విధించింది. మరో 25 శాతం సుంకాలు పెంచే ప్రమాదం కూడా పొంచి ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆక్వా ఇండస్ట్రీ కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషిచేద్దాం. ఇటీవల ఢిల్లీ పర్యటనలోనూ ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర పెద్దలకు వివరించడం జరిగింది. రష్యా, యూరోపియన్ యూనియన్ మార్కెట్ పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తి వ్యయం తగ్గించడంతో పాటు పవర్ టారిఫ్ లపైనా చర్చించాల్సిన అవసరం ఉంది. సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుందామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టిసారించారని అన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు



**విస్సన్నపేట,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో తీన్ గాంధీ సెంటర్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడ్లల రాంబాబు ఆధ్వర్యంలో భారతీయ రాజనీతిజ్ఞుడు రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోళ్ళ వెంకట గురునాధరావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగుల్ల శాంత భూషణం తదితరులు పాల్గొన్నారు. వారు పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాజీవ్ గాంధీ మంచి పైలెట్ అని 19 84 నుండి 1989 సంవత్సరం వరకు భారతదేశ ప్రధానమంత్రిగా తమ సేవలందించారని 40 సంవత్సరాల అతి చిన్న వయసులో ప్రధానమంత్రి అయ్యారన్నారు. ఆయన పేరు మీద రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు హైదరాబాద్ మొదలుకొని అస్సాం రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ కోపరేటివ్ మేనేజ్మెంట్, రాజీవ్ గాంధీ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పుదుచ్చేరి, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీ నూజివీడు వరకు ఆయన లేకపోయిన ఆయన పేరుతోనే ఎడ్యుకేషన్ హాస్పిటల్స్ స్పోర్ట్స్ స్టేడియంలు, మ్యూజియంలు, ప్రభుత్వపథకాలు వీటితోపాటు రాజీవ్ గాంధీ నేషనల్ క్వాలిటీ అవార్డు, సద్భావన అవార్డు అందించటం అంటే ఆయనకే చెల్లిందన్నారు. నేడు ఆయన మన మధ్య లేకపోయిన టెక్నాలజీ రంగంలో ఆయన మించిన వారు లేరన్నారు.

## నీట మునిగిన పంట పొలాలను సందర్శించి రైతులకు తగు సూచనలు చేసిన శాస్త్రవేత్తలు అధికారులు..



**కృత్తివెన్ను,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ఆచార్య ఎన్ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల, కృష్ణా జిల్లా, కేవీకే శాస్త్రవేత్తల బృందం డా.యం.వెంకట లక్ష్మి (సస్య పోషణ), యశ్వంత్ కుమార్ (మత్స్య విభాగం), రమా దేవి (వ్యవసాయ సహాయ సంచాలకులు) మరియు కిరణ్ (మండల వ్యవసాయ అధికారి) చిన పాండ్రకా లో నీట మునిగిన వరి పొలాలను సందర్శించారు. ఇందులో భాగంగా ప్రస్తుత కాలంలో వీలైనంత త్వరగా నీరు బయటకు తీసి వేయాలీ. పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు నీట మునిగినా బతికే అవకాశం ఉంది. పిలకల దశలో వరి పంట మునిగితే నీరు బయటకు తీసిన తరువాత ఎకరానికి 20 కిలోల యూరియాం20 కిలోల పోటాష్ అదనంగా వేసుకోవాలి. ఈ విధంగా బూస్టర్ డోస్ వేసుకోవడం వలన మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుంది. కోలుకున్న తర్వాత కుళ్ళు తెగులు రాకుండా లీటరు నీటికి 1గ్రా కార్బెండజిం లేదా 2 గ్రా కార్బెండజిం ం మాంకోజెబ్ కలిసిన మిశ్రమం గానీ పిచికారీ చేసుకోవాలి అని సూచించారు. ఇందులో అభ్యుదయ రైతులు, అజయ్ బాబు (ఏఈ.వో), విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## ఆకులమన్నాడు లో బాలసభ



**పెడన,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గంలోని గూడూరు మండలం ఆకులమన్నాడు గ్రామ పంచాయతిలో సర్పంచ్ మొహమ్మద్ రఫీ అధ్యక్షతన బాల సభ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బాలల హక్కులు, బాల్య వివాహాలు, స్కూల్ హెల్త్ గురించి, బాలల సంక్షేమ కార్యక్రమాల గురించి మరియు పంచాయతీ రాజ్ వ్యవస్థ గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొహమ్మద్ రఫీ వార్డు మెంబర్ ధవళేశ్వరావు పంచాయతి సెక్రెటరీ రాజ శేఖర్ పంచాయతీ రాజ్ అసోసియేట్ ఏ కృష్ణ స్కూల్ ప్రదానోపాధ్యాయని మహిళా పోలీసు గారు, ఎం ఎల్ హెచ్ పి ఏ ఎన్ ఎం ఆశా వర్కర్ లు పాల్గొనడం జరిగినది.

## డాక్టర్ మానికి రెడ్డికి రాజీవ్ గాంధీ నేషనల్ సర్వీస్ అవార్డు




**కాకినాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** శ్రీ మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వ్యవస్థ అధ్యక్షులు డాక్టర్ మానికి రెడ్డి సత్యనారాయణకు రాజీవ్ గాంధీ నేషనల్ సర్వీస్ అవార్డు అందుకున్నారు. ఉత్తర ప్రదేశ్ లక్నో కు చెందిన వర్ధి వెల్ నెస్ ఫౌండేషన్ సహకారంతో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ అండ్ ఎక్స్ లెన్స్ ఫౌండర్ అండ్ సీఈవో డాక్టర్ అరవింద్ మెహరా ద్వారా ఈ అవార్డు సర్టిఫికెట్ అందుకున్నారు.భారత రత్న , మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకుని ఈ పురస్కారం అందుకున్నారు.గత రెండు దశాబ్దాలుగా డాక్టర్ మానికి రెడ్డి చేసిన అనేక సేవా కార్యక్రమాలు,ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం లు, నేషనల్ సర్వీస్ స్కీం కార్యక్రమాలు గుర్తించి ఈ పురస్కారం రావడం జరిగింది.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పేరిట ఈ అరుదైన పురస్కారం రావడం చాలా సంతోషంగా ఉంది తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని మానికి రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మానికి రెడ్డి ని డాక్టర్ జి.ఉషా రాణి, డాక్టర్ ఎం.నాని బాబు, డాక్టర్ ఎం.శ్రీదేవి,ఎల్ .మధు కుమార్ తదితరులు అభినందించారు.

# పేదల ఆరోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● నియోజకవర్గంలోని 37 మంది లబ్ధిదారులకు రూ॥ 20,42,048 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే..





**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** పేదలకు కనీస ఆరోగ్య సేవలు అందించకుండా ఆరోగ్య శ్రీ పథకాన్ని తుంగలో తొక్కిన ప్రభుత్వం వైకాపా అయితే.. పేదల ఆరోగ్యం మెరుగు పరచడానికి నిరంతరం శ్రమిస్తున్నది కూటమి ప్రభుత్వం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 37 మందికి రూ॥ 20,42,048 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రాము బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేద వర్గాల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గుడివాడ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి కుమార్, నందివాడ మండలం టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడివాడ నియోజకవర్గం పలు గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు కోతకు ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలి : సిపిఎం



**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల పెన్షన్ తగ్గించాలని ప్రభుత్వం చూస్తుందని దీనిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని మండల కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి అన్నారు. బుధవారం సుందరయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో డిఎంహెచ్వో ఇచ్చినా సదరన్ సర్టిఫికెట్లు 1097 ఉన్నా యన్నారు. 1097 మందికి 10,000 నుండి 15 రూపాయలు పెన్షన్ అందుకుంటున్నారని తగ్గించడానికి ప్రభుత్వం దివ్యాంగుల సదరామ్ సర్టిఫికెట్ల అనే పేరుతో ఎంక్వయిరీ చేస్తూ పెన్షన్లను తగ్గించాలని చూస్తుందని విమర్శించారు. జిల్లా మొత్తం 34097 మందికి దివ్యాంగుల పెన్షన్ ఇస్తున్నారని ఈ పెన్షన్ లో 10% 3987 మందికి నోటీసులు ఇచ్చారన్నారు. 10% పెన్షన్ తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం దారుణం అన్నారు. వికలాంగుల పెన్షన్ రెండు పద్ధతుల్లో ఇస్తున్నారని ఒక పద్ధతిలో మంచం మీద ఉండి కదలని స్థితి వరకు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. రెండవ పద్ధతిలో అవయవ లోపం ఉన్నవారికి 6000 ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిలో ప్రభుత్వం పెన్షన్ లో కోత విధించడం సరైన పద్ధతి కాదన్నారు. వికలాంగుల అందరికి పెన్షన్లు కోత విధించిన ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పి రజిని, ఆర్ కొండ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, సిఐటి నాయకులు బి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దాడులతో సిఎం రేఖా గుప్తా విధులను అడ్డుకోలేరు..

-మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ



**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా పై జరిగిన దాడిని భారతీయ జనతా పార్టీ కృష్ణాజిల్లా తీవ్రంగా ఖండిస్తుందని మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) అన్నారు. బుధవారం ఉదయం ప్రజా సమస్యలపై వినతి పత్రాలు తన ఇంట్లో స్వీకరిస్తున్న సందర్భంలో వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన వారిలో కలిసిపోయిన ఒక దుండగుడు ఆమెపై దాడి చేయటం హేయమైన చర్యన్నారు. దీనికి దేశ వ్యతిరేకులు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకులు ఖచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రేఖ గుప్తా ఢిల్లీ ముఖ్యమంత్రి అయిన తర్వాత అనేకమంది రోహింగ్యాలు అనేక మంది దేశ వ్యతిరేకులు ఉన్నటు వంటి ప్రాంతాలని ఖాళీ చేయించి దేశ భద్రతకు ముప్పు లేకుండా ఎంతో కృషి చేస్తున్నటువంటి ఢిల్లీ సి.ఎం. పై ఇలాంటి దాడులకు భారతీయ జనతా పార్టీ భయపడదని ఖచ్చితంగా తగిన రీతిలో దుండగులుని కఠినమైన శిక్ష విధిస్తారని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి శ్రీమతి రేఖ గుప్తా త్వరగా కోలుకొని తొందరలోనే విధుల్లోకి వచ్చి ప్రజా సమస్యలను పరిష్కరించే దాంట్లో ముందు ఉంటారని ఢిల్లీ అభివృద్ధిని తన లక్ష్యంగా చేసుకొని అభివృద్ధి చేస్తారని సూరే గాంధీ ఆకాంక్షించారు.

## శ్రీ గౌరీశంకరస్వామి ఆలయ కమిటి సభ్యులుగా నెరుసు బోస్ ఏకగ్రీవంగా చైర్మన్ పదవి



**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** స్థానిక గౌరీ పురంలోని గౌరీశంకర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులను నియమిస్తూ దేవాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులను జారీ చేశారు. సభ్యులుగా నెరుసు సుభాష్ చంద్రబోస్, అనుమంతపల్లి మల్లిఖార్జునస్వామి, పల్లిశెట్టి శ్రీనివాసరావు, నాలి భవాని, యర్రంశెట్టి జయలక్ష్మీ, పావులూరి శ్రీకుసుమ, భారతుల వరలక్ష్మీ, కోడూరి నాగేశ్వర రావు, లంకా గిరిచంద్ర (అర్చకులు) ఎక్అఫీషియో మెంబరుగా నియమితులయ్యారు. త్వరలో జరగనున్న సమావేశంలో ఆలయ కమిటీ ఛైర్మన్ నెరుసు సుభాష్ చంద్రబోస్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

## నీట మునిగిన పంట పొలాలను సందర్శించి రైతులకు తగు సూచనలు చేసిన శాస్త్రవేత్తలు అధికారులు..



**కృత్తివెన్ను,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ఆచార్య ఎన్ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల, కృష్ణా జిల్లా, కేవీకే శాస్త్రవేత్తల బృందం డా.యం.వెంకట లక్ష్మి (సస్య పోషణ), యశ్వంత్ కుమార్ (మత్స్య విభాగం), రమా దేవి (వ్యవసాయ సహాయ సంచాలకులు) మరియు కిరణ్ (మండల వ్యవసాయ అధికారి) చిన పాండ్రకా లో నీట మునిగిన వరి పొలాలను సందర్శించారు. ఇందులో భాగంగా ప్రస్తుత కాలంలో వీలైనంత త్వరగా నీరు బయటకు తీసి వేయాలీ. పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు నీట మునిగినా బతికే అవకాశం ఉంది. పిలకల దశలో వరి పంట మునిగితే నీరు బయటకు తీసిన తరువాత ఎకరానికి 20 కిలోల యూరియాం20 కిలోల పోటాష్ అదనంగా వేసుకోవాలి. ఈ విధంగా బూస్టర్ డోస్ వేసుకోవడం వలన మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుంది. కోలుకున్న తర్వాత కుళ్ళు తెగులు రాకుండా లీటరు నీటికి 1గ్రా కార్బెండజిం లేదా 2 గ్రా కార్బెండజిం ం మాంకోజెబ్ కలిసిన మిశ్రమం గానీ పిచికారీ చేసుకోవాలి అని సూచించారు. ఇందులో అభ్యుదయ రైతులు, అజయ్ బాబు (ఏఈ.వో), విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రామ్ప్రసాద్కు గుడివాడ డివిజన్ అర్చక సంఘం అభినందనలు



**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** మంగళగిరి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గుడివాడ డివిజన్ అర్చక సంఘం నాయకులు రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు అగ్ని హోత్రం ఫణి గోపాల్, గుడివాడ డివిజన్ అధ్యక్షులు భారతుల రమణమూర్తి, సెక్రటరీ వేదాంతం అప్పలాచార్యులు, కోశాధికారి లంకా గిరిచంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలు లో ప్రపంచ దోమల దినోత్సవం



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా పెనుగంచిప్రోలు ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఆడ ఎ నాఫిలిస్ దోమ ద్వారా మలేరియా వ్యాపిస్తుందని 1897 ఆగస్టు 20 న సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్నారని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు,ఈ సందర్భంగా కాకాని వెంకట రత్నం విగ్రహం సెంటర్ లో దోమలను నిర్మూలన చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం. లు ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ బస్టాండ్ నుండి సెక్రటేరియట్ కు బస్ సర్వీస్ ప్రారంభం



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ ఆర్ టి సి బస్ స్టాండ్ నుండి అమరావతి కి బుదవారం నుండి సర్వీస్ ను ప్రారంభించారు. ఉదయం 7 45 హనుమాన్ జంక్షన్ లో బయలుదేరి అమరావతికి 10-15 చేరుకుంటుందని గన్నవరం అర్ టి సి డి పో మేనేజర్ శివాజీ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు అమరావతిలో బయలుదేరి 7 గంటలకు హనుమాన్ జంక్షన్ చేరుకుంటుందని ఆయన తెలిపారు. గత సంవత్సరం క్రితం మాజీ జేడీ పి టి సి సభ్యులు వేగి రెడ్డి పాపారావు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వేగిరెడ్డి పాపారావు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ తిరుపతమ్మ కు పలువురు విరాళాలు



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 20 (వార్తాప్రభ) :** శ్రీతిరుపతమ్మ అమ్మవారి దేవస్థానమునకు పలువురు విరాళాలు అందచేశారు.,గుంటూరు పట్టణంలోని కొత్తపేట ఫిష్ మార్కెట్ కు చెందిన గంగపుత్ర సంఘం వారు గో సంరక్షణకు 10,000 రూపాయలు, ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం మాగల్లు గ్రామస్థులు తోట సాయిరాం నిత్య అన్నదాన పథకములకు 5,116 రూపాయలు, తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా సోలిపేట గ్రామ వాస్తవ్యులు బీరవోలు రవీందర్ రెడ్డి గో సంరక్షణకు 5,016 రూపాయలు విరాళములుగా సమర్పించారు, వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, అర్చకులు, వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు...

## సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

- ఎస్సై పినిశెట్టి గిరి సాయి



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** సైబర్ నేరగాళ్లు సెల్ఫోన్ల ద్వారా మాయ మాటలతో మోసగిస్తారని, విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని పెనుగంచిప్రోలు ఎస్సై పినిశెట్టి గిరి సాయి హెచ్చరించారు. శక్తి యాప్, సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు,చట్టపరిధిలో భద్రత, తదితర అంశాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులకు విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై పినిశెట్టి గిరిసాయి మాట్లాడుతూ గుడ్టచ్, బ్యాడ్టచ్ల పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.విద్యార్థినీ, విద్యార్థులు స్నేహితులుగా సోదరభావంతో మెలిగి దేశభక్తి కలిగి ఉండాలన్నారు. బాల్యవివాహాల వల్ల కలుగు నష్టాలు, సమస్యలు తెలియజేస్తూ వాటిని ప్రోత్సహించిన వారికి కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం పై వివరించారు. వివిధ నేరాలు, గంజాయి, మహిళల పై జరిగే నేరాలకు టోల్ ఫ్రీ నంబర్లు 181, 1098 వినియోగించాలని, మహిళల రక్షణకు శక్తి యాప్ ను సెల్ఫోన్లలో ఇన్స్టాల్ చేసుకోవాలని సూచించారు. ఏపీకే ఫైల్స్, ఎస్బీఐ యోనో, తదితర పేర్లతో వస్తున్న ఫేక్ లింక్స్ను క్లిక్ చేయవద్దని సూచించారు. వీటిని ఓపెన్చేస్తే వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్లకు చేరుతుందన్నారు. అపరిచితులు కాల్చేసి ఓటీపీ అడిగితే 1930కు ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రైజ్మనీ తగిలిందని, ప్రభుత్వ పథకాలు అందాయా, పోలీసులు మీపై కేసులు నమోదు చేశారని చెప్పేమాటలను నమ్మవద్దని హెచ్చరించారు. యాప్పై స్నేహితులు, తల్లిదండ్రులకు అవగాహన కలిగించి వారు కూడా ఇన్స్టాల్ చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న బెండ తోటలను పరిశీలించిన ఏలేశ్వరం ఉద్యాన వన అధికారిని కె.దివ్యశ్రీ



**కిర్లంపూడి,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో వర్షానికి దెబ్బతిన్న బెండ తోటలను ఏలేశ్వరం ఉద్యాన అధికారిణి కె. దివ్యశ్రీ, గ్రామ వ్యవసాయ సహాయకులు సూర్య వర్మ పరిశీలించటం జరిగింది. కూరగాయల పంట నష్టం సుమారు 10 ఎకరాలుగా ప్రాథమిక అంచనా వేయటం జరిగింది.నీరు పోయే వీలుంటే పొలంలో నీరు లేకుండా చేసుకుని ,19:19బీ19 లేదా 13:0:45 లేదా యూరియా వంటి పోషకాలను పిచికారీ చేసుకోవాలని తెలిపారు. తెగుళ్ల నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.అక్షింతల పురుగు ,చిత్త పురుగుల నివారణకు క్లోరిఫైరిపాస్ ఏ 2 మిల్లీ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలని రైతులకు వివరించారు.

## యోగాంధ్ర సేవలకు 'ఉత్తమ అవార్డు'కు ఎంపికైన ఎన్టీఆర్ స్టేడియం కమిటీ



**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా స్థాయి యోగాంధ్ర - 2025 కార్యక్రమం జూన్ 2వ తేదీన స్టేడియంలో ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో గుడివాడ పరిసర ప్రాంత వాసులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, ఆటోడ్రైవర్లు, విద్యార్థినీ, విద్యార్థులు షుమారుగా 6000 మంది పాల్గొన్నారు. వచ్చిన వారందరికీ తగు విధముగా గ్రౌండు మొత్తమును గ్రీన్ మ్యాట్ వేసి, కార్యక్రమము తదుపరి వారికి పౌష్టిక ఆహారము ఇవ్వడమైనది. ఈ కార్యక్రమములో స్థానిక శాసన సభ్యులు వెనిగండ్ల రాము, కృష్ణాజిల్లా అధికారులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ చేసిన సేవలకు గాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా ఉత్తమ అవార్డు కు ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ ఎంపిక కావడం జరిగినది. ఈ యొక్క అవార్డును రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, గుడివాడ వారి చేతులమీదుగా అందుకోవడం జరిగింది. ఈ క్రమంలో ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ చేసిన సేవలు గుర్తించి ఈ యొక్క అవార్డుకు ఎంపిక చేసినందుకు గాను బుధవారం ఒక ప్రకటనలో కృష్ణాజిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు.

